# శాఖలవారిగా ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి



అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.శశాంక 16లో..

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 21, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

- అన్ని స్కీమ్‌లతో మహామేళా
- పెద్ద సంఖ్యలో ప్రజలను చేర్పించడమే లక్ష్యం
- నేటి నుంచి 24 వరకు మహామేళా
- పోస్టల్ ఖాతాదారులకు ఎంతో మేలు



# పోస్టల్ శాఖలో మహామేళా

**జనగామ, ప్రభాతవార్త :** పోస్టల్ శాఖలో ఉన్న అన్ని స్కీంలను ఒకే వేదికపై తీసుకు వచ్చి నూతన ఖాతాదారులను చేర్పించడంతో పాటు, పాత ఖాతాదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఈనెల 20 నుండి 24 వరకు పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మేళా నిర్వహించనున్నారు. తపాల శాఖలో అందుబాటులో ఉన్న వివిధ ఖాతాలలో ప్రజలను చేర్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారత తపాల శాఖ నిన్నటి మొన్నటి వరకు ఒక్కో స్కీమ్‌లతో ప్రజల వద్దకు వెళ్లగా, ఈ సారి అన్ని స్కీమ్‌లతో ప్రజల వద్దకు వెళ్లేందుకు సిద్ధమైంది.

Indian Post भारतीय

2 లో..

## కుటుంబ పాలనను
# గద్దె దించాల్సిందే



2 లో..

- కెసిఆర్ తల ఒక్కంటికి లక్ష అప్పు చేశాడు
- తెలంగాణకు పూర్వ వైభవం కాంగ్రెస్‌తోనే
- కాంగ్రెస్‌కు ఒక్కసారి అవకాశం ఇవ్వండి
- టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి

**వరంగల్ , ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**

కెసిఆర్ కుటుంబ పాలనతోనే రాష్ట్రం అప్పుల పాలైందని తల ఒక్కంటికి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన లెక్కల ప్రకారమే తల ఒక్కంటికి లక్ష అప్పు చేసి పెట్టాడని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రదేశ్ కమిటి సభ్యులు మల్కాజ్‌గిరి ఎంపి అనుముల రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన హాత్‌సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా సోమవారం హన్మకొండ జిల్లా, గ్రేటర్ వరంగల్ మహానగరంలోని పశ్చిమ నియోజక వర్గం సుభేదారి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి ప్రారంభం అయ్యి అమరవీరుల స్థూపం మీదుగా కాళోజి విగ్రహం, ఏకశిల పార్క్ హన్మకొండ చౌరస్తా హెడ్‌క్వార్టర్ మీదుగా సాగింది.

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి
# వెంటనే చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :

ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలను వివరంగా విన్న జిల్లా కలెక్టర్ వారి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

2లో..



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

## మోటార్లకు మీటర్లు
# పెడతామన్నది కేసీఆరే



2 లో..

- రుణం ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాసిన మాట వాస్తవం కాదా?
- బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీపై ఇంతవరకు డీపీఆర్ ఇవ్వని మాట నిజం కాదా?
- తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న లెక్కలన్నీ తప్పే
- నిరూపించేందుకు నేను సిద్ధం బహిరంగ చర్చకు సిద్ధమా?
- దమ్ముంటే డేట్, టైం, వేదిక ఫిక్స్ చేసి నా సవాల్‌ను స్వీకరించాలి
- సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ కుమార్ ఛాలెంజ్

# పోస్టల్ మహామేళా

(మొదటి పేజీ తరువాయి..)

ఇటీవలే భారీగా పెంచిన వడ్డీ రేట్లతో మహామేళా పేరిట ఈనెల 20 నుంచి 24 వరకు ఐదు రోజుల పాటు ప్రతి పోస్టాఫీసు పరిధిలో స్పెషల్ క్యాంపెన్ నిర్వహించి,ఎవరికీ అనుకూలమైన స్కీమ్‌లలో వారిని చేర్పించేందుకు సమాయాత్తమైంది. భారత తపాల శాఖ ఆదేశాల మేరకు నిర్వహణకు అధికారులు అంతా సిద్ధం చేశారు. ఇప్పటికే సబ్ పోస్టాఫీసుల వారీగా అధికారులు, సిబ్బందితో సమావేశమై మహామేళాను విజయవంతం చేయాలని సూచించారు. భారత తపాల శాఖ ఆదేశాల మేరకు అందుబాటులో ఉన్న వివిధ స్కీమ్‌లలో పెద్ద సంఖ్యలో ప్రజలను చేర్పించాలనే లక్ష్యంతో ఈ మహామేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తపాల శాఖ ఇప్పటికే వడ్డీ రేట్లను భారీగా పెంచిందని,పెరిగిన రేట్ల ప్రకారం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ 8.0 శాతం,సుకన్య సమృద్ధి ఖాతా 7.6,కిసాన్ వికాస్ పత్ర 7.2,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ 7.1, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ 7.0,నెలవారీ ఆదాయ పథకం 7.1,ఐదు సంవత్సరాల టైమ్ డిపాజిట్ 7.0,మూడు సంవత్సరాల టైమ్ డిపాజిట్ 6.9,రెండు సంవత్సరాల టైమ్ డిపాజిట్ 6.8,ఒక సంవత్సరం టైమ్ డిపాజిట్ 6.6,రికరింగ్ డిపాజిట్ 5.8,పొదుపు ఖాతా 4.0 శాతంగా వడ్డీ రేట్లు ఉన్నాయని వివరించారు. ఆర్థిక చేయూతనిచ్చే ఈ పోస్టల్ స్కీమ్‌లను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

# కుటుంబ పాలనను గద్దె దించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సంధర్బంగా రేంత్ రెడ్డి మాట్లాడుతూ అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు మంత్రులు దోచుకుంటున్నారని అన్నారు. వీళ్లు చేసిన అప్పులతో రాష్ట్రంలోని ప్రజానీకానికి తలా ఒక్కంటికి సమారు లక్ష రూపాయల అప్పు తయారు అయ్యిందని, రెక్కాడితే డొక్కాడని పేద ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఇప్పటి వరకు పేద ప్రజలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయిలో ఎక్కడా ఇవ్వకపోవడం వారి నిర్లక్ష్యానికి నిధర్శనం అన్నారు. ఉన్న ఇండ్లను కూల గొట్టి గుడిసెలో అయినా ఇరుగు పొరుగు వారితో బందువులుగా ఉన్న ప్రజల మధ్య డబుల్ బెడ్రూం పేరుతో రోడ్డున పడేశారని, కూల్చిన నాలుగు ఇండ్లకు ఒక్క ఇల్లుకూడా నిర్మించక పోయేసరికి ఇండ్లు కోల్పోయిన వారి మధ్య చిచ్చు పెట్టి కేసులు పెట్టుకునే కాడికి తీసుకు వచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్య మంత్రిదేనని అన్నారు. తెలంగాణ ప్రజలు గమనించి రానున్న ఎన్నికలకు ఇదే ప్రచారంగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ధీవించాలని అప్పుడే అప్పుడే రాష్ట్ర కుటుంబ పాలననుండి భూకబ్జాదారుల నుండి గుత్తేదారుల నుండి కాపాడ గలరని అన్నారు. హన్మకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజెందర్ రెడ్డి, నమిండ్ల శ్రీనివాస్, 62వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రవిందర్ మండల జిల్లా డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

# మోటార్లకు మీటర్లు పెడతామన్నది కేసీఆరే

ప్రభాతవార్త ప్రతినిధి–హన్మకొండ/కమలాపూర్:

వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతాం..రుణాలవ్వండి అంటూ రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి లేఖ రాసిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు.అయినప్పటికీ కేంద్రమే మోటార్లకు మీటర్లు పెట్టాలంటూ బెదిరిస్తోందంటూ ముఖ్యమంత్రి, మంత్రులు చెప్పడం సిగ్గు చేటన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపైనా రాష్ట్ర ప్రభుత్వం చెప్పేవన్నీ పచ్చి అబద్దాలేనని అన్నారు. కేంద్రం తెలంగాణకు ఇస్తున్న నిధుల విషయంలో ముఖ్యమంత్రి చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. ఈ మూడు అంశాలపై బహిరంగ చర్చకు తాము సిద్దం కావాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దమ్ముంటే డేట్, టైం, ఫిక్స్ చేసి నా సవాల్‌ను స్వీకరించాలని ఛాలెంజ్ విసిరారు. ఈ నెల 5న కార్యకర్తలతో కలిసి వెళుతున్న ఈటల రాజేందర్‌పై విచాక్షణా రహితంగా బీఆర్ఎస్ గుండాలు చేసిన దాడులు చేసే క్రమంలో అడ్డుకున్న బిజెపి కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపిన సంగతి తెలిసిందే. జైలు నుండి విడుదలై వచ్చిన ఆయా కార్యకర్తలను పరామర్శించేందుకు ఈ రోజు బండి సంజయ్ హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్యే బిక్షపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డితో సహా స్థానిక నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ నెల 5న నియోజకవర్గంలో పర్యటిస్తున్న స్థానిక ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌పై బీఆర్ఎస్ గూండాలు దాడి చేసే క్రమంలో అడ్డుకున్న బిజెపి కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపడం సిగ్గు చేటు. జరిగిన సంఘటన మొత్తం తెలంగాణ సమాజం చూసింది. టాస్క్ ఫోర్స్ సీఐ వెంకటేశ్వర్లు సహా కొందరు పోలీసులు బిజెపి కార్యకర్తలపై విచక్షణ రహితంగా కొడతారా? కొట్టే అధికారం మీ కెవరు ఇచ్చారన్నారు. ఇంకెన్నేళ్లు గుండాయిజం చేస్తారు ? మీరే గుండాలకు ఫాల్తుగాళ్లకు తుపాకి లైసెన్సులిచ్చి భూదందాలు, లంగ, దొంగ దందాలు చేయమని చెబుతారు. ప్రశ్నించే కార్యకర్తలపై దాడులు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేస్తారా అన్నారు. బీఆర్ఎస్ ఉండేది మరో మూడు నెలలే బిజెపి కార్యకర్తలను కొట్టిన ఏ పోలీసుల సంగతి చూస్తాం.. వాళ్లది ఇక బిచ్చపు బతుకులే పర్యవసానాలు తీవ్రంగా ఎదుర్కోక తప్పదన్నారు. మాకు లాఠీ చార్జీలు, కేసులు, జైలుకు పోవడం మాకు కొత్త కాదు... ప్రజలను కాపాడుకోవడానికి పార్టీ సిద్దాంతాల కోసం బరాబర్ ఎంతకైనా పోరాడుతామన్నారు. స్థానిక ఎమ్మెల్యే పర్యటిస్తుంటే తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా అన్నారు. ఇంటలిజెన్స్ ఏం చేస్తోంది? సీఎం కొడుకు, బిడ్డ అల్లుడు, సడ్డకుడి కొడుకు పర్యటనలకు మాత్రం భద్రత కల్పిస్తారు. వాళ్లు వస్తున్నారంటే మూడు రోజుల ముందే అరెస్టు చేస్తూ నీచంగా వ్యవహరిస్తున్నారు. కొందరు పోలీసుల తీరును సొంత కుటుంబ సభ్యులు కూడా హర్షించరనే విషయం గుర్తుంచుకోండి. కష్టపడి పనిచేసే పోలీసులు ఈ నీచపు పనులు చేయలేక లూప్ లైన్‌లోకి వెళ్లిపోతున్నారు. మళ్లీ కేసిఆర్ అధికారంలోకి వస్తే ప్రజలు చెప్పులను నెత్తిన పెట్టుకొని వెళ్లే బాంచన్ బతుకులు వచ్చే ప్రమాధముంది. ప్రజలు ఆలోచించాలి. కేసిఆర్ కుటుంబం అధికారంలో ఉన్నన్నాళ్లు బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ అవకాశమే లేదు. ఎదుకంటే వాళ్లకు కమీషన్లు ఇవ్వలేక చేతులెత్తేస్తున్నారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు సాధ్య సాధ్యాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక సార్లు లేక రాసినా ముఖ్యమంత్రి కేసిఆర్ స్పందించడం లేదన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులివ్వడం లేదని ముఖ్యమంత్రి కేసిఆర్ సవాల్ విసిరిండు. ఆ సవాల్‌ను మేం స్వీకరించాం. టైం డేట్ ఫిక్స్ చేయాలని చెప్పిన ఎందుకు స్పందించడం లేదు. వెళ్లి ఫాంహౌజ్‌లో పడుకున్నాడన్నారు. ఎన్నికల్లో ఉన్నప్పుడల్లా బిజెపీ గెలిస్తే వ్యవసాయం మోటర్లకు మీటర్లు పెడతారని రాష్ట్ర ప్రభుత్వం వచ్చి అబద్దాలు ప్రచారం చేసి మేము తెలంగాణలో మోటర్లకు మీటర్లు పెడతాం... మాకు రుణాలివ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వాం కేంద్రానికి లేఖ రాసిందా? లేదా? సమాదానం చెప్పాలన్నారు. కేంద్రానికి లేఖ రాసినట్లు నేను నిరూపిస్తా.. దమ్ముంటనే నా సవాల్‌ను స్వీకరించాలి. ముఖ్యమంత్రి అనుమతి లేకుండా మోటర్లకు మీటర్లు పెట్టడం అసాధ్యమన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి

## ఐఎఫ్‌టీయు డిమాండ్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లాలో గత 4నెలల నుండి గ్రామాలలో పనిచేసే గ్రామ పంచాయితీ కార్మికులకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే జీతాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏ అప్పారావు, జిల్లా కార్యదర్శి పి రామదాస్ మాట్లాడుతూ.... జిల్లాలో దాదాపు 12వేల మంది గ్రామ పంచాయితీ కార్మికులు నిత్యం గ్రామాలను పరిశుభ్రం చేస్తూ ప్రరకలజ ఆరోగ్యాలు కాపాడుతున్నారు. కానీ వారికి నెలవారి వచ్చే వేతనాలు సక్రమంగా రాక కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని వారి ఆరోపించారు. జిల్లాలో కలెక్టర్, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్ళిన ఎటువంటి ఫలితం లేదని, దాదాపు 3నెలల నుండి జీతాలు రాక కార్మిక కుటుంబాలు తీవ్ర దుర్భరమైన జీవనం సాగిస్తున్నారని, వారు ఆరోపించారు. కావున వెంటనే జిల్లా అధికారులు స్పందించి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికీ చాలీ చాలని వేతనాలతో జీవనం గడుస్తున్న కుటుంబాలకు వచ్చే వేతనాలు సక్రమంగా రాక ప్రతి రోజు జీతాల కోసం ఎదురుచూస్తున్నారని వారన్నారు. కావున వెంటనే గ్రామ పంచాయితీ కార్మికులకు పెండింగ్ జీతాలను చెల్లించాలని, ఆదివారం సెలవు ఇవ్వాలని, సర్పంచ్‌లు కార్యదర్శుల వేధింపులు నిలిపివేయాలని, లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. పంచాయితీ కార్మికులు తమ వేతనాల పెంపుదల కోసం బకాయిల కోసం భవిష్యత్తులో జరిగే ఆందోళనకు సిద్దంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బిక్షం, నారాయణ, వెంకటేశ్వరరావు, నరేస్, సైదులు, రాజు, రాంబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

సోమవారం జనగామ జిల్లా కురుమవాడకు చెందిన దడబోయిన లక్ష్మీ తనకు ఎవరూ లేరని నిరుపేద ఒంటరి మహిళ అని, అద్దె ఇంట్లో ఒక్కదాన్నే ఉంటున్నానని తనకు ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పాలకుర్తి మండలంకు చెందిన భీష్మాచారి తనకు ట్రై మోటారుసైకిల్ కావాలని, రఘునాథపల్లి మండలం బాంజపేట గ్రామానికిచెందిన బిట్ల పాపయ్య భూసమస్య పరిష్కారానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. జనగామ మండలం మన్‌పహాడ్‌కు చెందిన పత్తిపాక దినేష్ తనకు అంత్యోదయ కార్డు కావాలని నిరుపేద కుటుంబమని కార్డు ఉంటే కుటుంబానికి చేదోడు ఉంటుందని దరఖాస్తు చేసుకున్నారు. కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికిచెందిన ఎండి.సర్వర్ తమ వారసత్వ పట్టా మార్పిడి, అన్నదమ్ముల, భూసమస్య పరిష్కరించాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారని తెలిపారు. జనగామకు చెందిన అభినవ్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఫైర్‌సేఫ్టీ లేకుండా పాఠశాలలు నిర్వహించడం జరుగుతుందని, అలాంటి వాటిని తక్షణమే రద్దుచేసి వాటిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లాలోని భూసమస్యల పరిష్కారం కోసం రెండుపడకగల నిర్మాణంకోసం తదితర సమస్యల పరిష్కారం కోసం మొత్తం 50దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశామని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్‌డీవో కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జిల్లాలోని అన్నివిభాగాల అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, అభయహస్తం అమలుకు పోరాడుదాం

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

మాట తప్పుదు మడమ తిప్పను అన్న కేసీఆర్ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టగానే డ్వాక్రా మహిళలకు టోకరా వేస్తున్న ప్రభుత్వ వైఖరిపై పోరాడుతామని ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ పిలుపునిచ్చారు. డ్వాక్రా మహిళల సమస్యలను పరిష్కరించి, తగిన విధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం కలెక్టరేట్ ముందు వందలాదిమంది మహిళలతో భారీ దర్నా ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రగతిశీల మహిళా సంఘంపై పీవోడబ్ల్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పీవోడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు గోకినపల్ల లలిత అధ్యక్షతన జరిగిన సభలో నిర్వహించిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య వక్తగా హాజరైన చంద్ర అరుణ ప్రసంగిస్తూ డ్వాక్రా మహిళలు తమ కష్టార్జితంతో రూ. వేల కోట్లు పొదుపు చేసి బ్యాంకులో జమ చేసి రుణాలు పొందుతున్నారు. ప్రతి నెలా వారంలోపు 12శాతం వడ్డీ చెల్లిస్తున్నారన్నారు. మహిళలను కోటేశ్వర్లు చేస్తానని నోటి కాడ కూడును గుంజుకపోవడం రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ విధానాలలో భాగమని ఆమె అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాత్రం తిరిగి వడ్డీ డబ్బులు ఇవ్వకుండా, నిర్లక్ష్య వైఖరి చూపిస్తుదన్నారు. వడ్డీలేని రుణాలు నయా పైసా కూడా ఇవ్వలేదన్నారు. అభయ హస్తం పతకం కింద సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, పథకం అమలు చేయకుండా, వారి డబ్బు తిరిగి ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలను దగాచేస్తుందన్నారు. పొదుపు చేసిన సంఘాలకు రివాల్వింగ్ పండు ఇవ్వటం లేదని, రూ. 10లోల వరకు ఇస్తామన్న వడ్డీ రుణాలు, వట్టిమాటగా మిగిలిందన్నారు. ఆమ్ ఆద్మీ ద్వారా సభ్యురాలి పిల్లల చదువులకిచ్చే స్కాలర్షిప్ సభ్యురాలు మరణిస్తే ఇవ్వాల్సిన ఆర్థిక సహాయం, జీవనజ్యోతి, ఎస్సీ,ఎస్టీ మహిళలకు ఇచ్చే రాయితీ, ఇన్సూరెన్స్ తదితర స్కీంలన్నింటికి టీఆర్ఎస్ ప్రభుత్వం సున్నా చుట్టిందన్నారు. పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి లేదు గానీ, మహిళలు మరీంత అప్పుల పాలయ్యారనీ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీ లేని రుణాలు వస్తాయని ఆశించి, కొద్ది మంది మహిళలు తీసుకున్న అప్పులు తిరిగి నూటికి నూరు శాతం బ్యాంకులకు సకాలంలో బకాయిలు చెల్లిస్తున్నారనీ ఆమె అన్నారు. బకాయిలు రికవరీ చేసే బాధ్యత బ్యాంకు సిబ్బదికి లేదు. లోనింగ్ ప్రాసెస్ కింద రూ. లక్షకు రూ. 2వేలు చొప్పున నిర్ణయించుకోవటం రూ. 20లక్షల రుణం ఇస్తే, ముందుగానే రూ. 2లక్షలు కట్టించుకుంటున్నారు. వీటికి వడ్డీ మాఫీ లేదు. రికరవీ గ్యారంటి ఉంది. డ్వాక్రా, స్త్రీనిధి సభ్యులకే బాధలంటే, వివోలకు పనిభారం పెరిగింది. వీరు 18రకాల పనులు చేయాలి.

దినసరి కూలీకి నెల మొత్తం వచ్చే అంత కూడా వీరి వేతనాలు లేవు. ఐకెపి సిబ్బందికి వేతనాలు సకాలంలో రావటం లేదు.లోన్ ప్రాసెసింగ్ క్రింద డబ్బు మినహా యించుకునే పద్దతిని ఉపసంహరించుకోవాలనీ, రూ. 20లక్షల లోన్ పొందిన లబ్దిదారుల నుండి బ్యాంకులు రూ. 2లక్షలు జమ చేయించుకునే పద్దతిని ప్రభుత్వం రద్దు చేయాలనీ ఆమె డిమాండ్ చేశారు. శ్రీనిధి భ్యాంకులను మండలాల పరిధిలో ఏర్పాటు చేయాలనీ వ్వాక్రా మహిళలకు ఉపాధి శిక్షణ ఇచ్చి ఉపాధిని కల్పించాలనీ వీవోల వేతనం నెలకు రూ. 10వేలు ఇవ్వాలనీ, ఐకెపి సిబ్బందకిచ్చే వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాలనీ ఆమె డిమాండ్ చేశారు. బకాయిఉలు వసూలు చేసిన సిబ్బందికి 1శాతం ఇచ్చే పద్దతిని తిరిగి పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంరఘం జిల్లా కార్యదర్శి టీ ఝాన్సీలక్ష్మీ, ఉపాధ్యక్షురాలు ఆవుల మంగతాయి, జిల్లా కోశాధికాఇర శీలం పూలమ్మ, గోకినపల్లి సరోజని, గుడుచుట్టు వసమతి, బందెల లలిత, ఇస్లావత్ స్వాతి, గంటా వెంకట నర్సమ్మ, అమ్మర్లపూడి కోటమ్మ, పరిమళ, నీల, చైటన్య, కొట్టే సత్యవతి, ఎస్కె షాస్, కె భారతమ్మ, కంపసాటి మమత, టి సరోజిని, సుగుణమ్మ, జే వనిత, కేలోత్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే జనగామలో దొంగతనం

**- 8తులాల బంగారు వస్తువులు, 40వేల నగదు చోరీ**

*జనగామ, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో పట్టపగలే దొంగతనం జరిగిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. సంఘటనపై బాధితులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ పట్టణానికి చెందిన శివగారి కిరణ్‌కుమార్, రజని భార్యాభర్తలు ఉద్యోగరిత్యా విధుల్లోకి వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఇంటితాళం పగులగొట్టి ఉండడంతో దొంగతనం జరిగిన సంఘటనను గుర్తించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పోలీసులువెంటనే క్లూస్ టీంతోపాటు స్థానికంగా ఉన్న సీసీకెమెరాల ద్వారా దొంగను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, దొంగతనం జరిగిన ఇంటిలో ఎనిమిది తులాల బంగారు వస్తువులతోపాటు నలబైవేల నగదు అపహరణకు గురైందని బాధితులు తెలిపారు. ఇదిలా ఉండగా జనగామ పట్టనంలోని వాసవినగర్‌లో మిట్టమధ్యాహ్నం దొంగతనం జరగడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఘటనపై జనగామ ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## గుడివంశీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆటవస్తువుల పంపిణీ

*జనగామ కల్చరల్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :*



నేడు (మంగళవారం) లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా బీఆర్‌ఎస్ యువజన నాయకులు శాడ బబ్లు జనగామ జిల్లాకేంద్రంలోని గురుకుల అనాథాశ్రమంలో చిన్నారులకు ఆటవస్తువులు పంపిణీ చేసి వారితో కేక్ కట్‌చేయించి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా జనగామ అమ్మఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్యసలహాదారుడు వంగభీమ్‌రాజ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని గురుకుల అనాథ ఆశ్రమంలో కేక్‌కట్‌చేసి ఆటవస్తువులు పంపిణీచేయడం సంతోషదాయకమని, గుడివంశీధర్‌రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలు విస్తరించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నల్ల వినోద్, ఎండి.మొయిన్, లొక్కుంట్ల రంజిత్, రొడ్డప్రవీణ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళ మృతి

*భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



వ్యవసాయ పనులు చేస్తుండగా పాము కాటుకు మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన షాజహాన్ బీ(40) రోజు వారి కూలీలలో పత్తి ఏరటానికి కూలికి వెళ్లింది. ఈ క్రమంలో పాము కరవటంతో అంబులెన్స్‌లో భూపాలపల్లి జిల్లా కేంద్రంకు తరలిస్తుండగా మరణించింది. కాగా మృతురాలుకు భర్త లాల్‌పాష, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## ప్రభుత్వ నిషేదిత అక్రమరవాణాలపై ఉక్కుపాదం

**-50కేజీల ఎండు గంజాయి.. 6వాహనాలు స్వాదీనం**

**-అంతర్‌రాష్ట్రముఠా అరెస్ట్.. పరారిలో నలుగురు నిందితులు**

*మరిపెడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*

మత్తు పదార్థాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని తొర్రూరు డిఎస్పి ఎ.రఘు అన్నారు సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సిఐ సాగర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గంజాయి అక్రమ రవాణాకు సంబందించిన వివరాలను డిఎస్పి వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌జెఆర్‌ఎం డిగ్రీ కళాశాల సమీపంలో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారం మేరకు మరిపెడ ఎస్సై పవన్‌కుమార్ సిబ్బందితో మాటువేయగా ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా 50కేజీల గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిందన్నారు. నిందితుల నుండి ఐదు వాహనాలు స్వాదీనపర్చుకొని అందుకు బాధ్యులైన రంగారెడ్డిజిల్లా పీర్జాదిగూడ బొడుప్పల్ పట్టణానికి చెందిన గంధశిరి నాగరాజు,బద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన చల్లమల్ల కంట్లమయ్య, మహబూబాబాద్‌జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన అంగడిరవి, మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా పండర్పూర్ మండలకేంద్రానికి చెందిన రామకృష్ణ, మాదవరావు, ఇదే గ్రామానికి చెందిన పాండురంగ సోమనాథ్ సోన్వని అరెస్ట్ చేయగా కొండతేజ్ కుమార్, నరేష్, శ్రీనివాస్,సంతోష్‌రాజ్‌లు పరారిలో ఉన్నట్లు పెర్కొన్నారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. అక్రమరవాణాకు అడ్డుకట్ట వేస్తూ ఉక్కుపాదం మోపుతూ నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిఐ సాగర్, ఎస్సైలు పవన్‌కుమార్,జాన్సి, సిబ్బంది సురేష్,వెంకన్న, రవీందర్,సుమన్, ఉమాకర్, లింగన్న,రమ్యశ్రీ,డ్రైవర్స్ సందీప్,నవీన్,అనిల్‌లను డిఎస్పి అభినందించారు.

## రేషన్‌కార్డులు జారీలో ప్రభుత్వం వైఫల్యం

*జూలూరుపాడు, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

ధరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్నా రేషన్‌కార్డులు జారీలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పగడాల అఖిల్, ఎస్‌కే చాంద్‌పాషాలు ఆరోపించారు. జూలూరుపాడులో తహసీల్దార్ శారదను కలిసి వినతి పత్రం అందించారు. మీ సేవా కేంద్రాల వదనద నూతన కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకొని నెలలు గడుస్తుందని, ఆన్‌లైన్‌లో డీఎస్‌వో పెండింగ్ అని చూపిస్తుందని, మండలంలో వందల సంఖ్యలో ధరఖాస్తు చేసుకున్నారని, కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ధరఖాస్తు దారులు ఇబ్బందులు పడుతున్నారని, మండలంలో నిజమైన అర్హులను గుర్తించి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని విజ్ఞపినత చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, గంజి మధు, వీరస్వామి, సురేష్‌లు పాల్గొన్నారు.

## జేబీసీసీఐ సమావేశం వెంటనే నిర్వహించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

జేబీసీసీఐ 11వ వేతన సవరణలోభాగంగా తొమ్మిదో సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని బీఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్ నాయక్ అన్నారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 3 రోజులు ఆందోళన చేయాలని పిలుపునిచ్చారని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సోమవారం జీకేవోసీలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం తొమ్మిదవ సమావేశం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వేజ్‌బోర్డు అంటే కేవలం మినిమం గ్యారెంటీ బెనిఫిట్ సాధించడమే కాదు చార్ట్ ఆఫ్ డిమాండ్‌లో మిగతా విషయాలపై చర్చలను ప్రారంభించి వెంటనే 11వ వేజ్‌బోర్డును అమలు చేయాలని బీఎంఎస్ పోరాడుతుందన్నారు. అందరూ కలిసి రావాలని కోరారు. శ్రీనివాసమూర్తి, పవన్‌కుమార్, సంగం చందర్, ఉదయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## పోడు పట్టాల పంపిణీలో మొదటి విడతను పూర్తి చేయాలి

**- కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

పోడు పట్టాల పంపిణీ ప్రక్రియలో మొదటి విడతలో పట్టాలు పంపిణీ చేయనున్న 44 వేల ఎకరాల లబ్ధిదారుల పాస్ ఫోటోలతో పాటు విస్తీర్ణంలో సవరణలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తహసీల్దార్లను, ఎంపీడీవోలను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి పోడు పట్టాలు జారీలో ఫోటోలు, విస్తీర్ణంలో వచ్చిన వ్యత్యాసాలను సరిచేసే అంశంపై తహసఈల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొదటి విడతగా విచారణ పూర్తి అయిన 44 వేల ఎకరాలకు పట్టాలు జారీ చేసేందుకు అప్‌లోడ్‌లో ఫోటోలు సరిగా లేనివి, విస్తీర్ణంలో వ్యత్యాసాలు ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలని చెప్పారు.

## నేరాలు-దారుణాలు

## కంటి వెలుగు శిబిరంలో ప్రత్యక్షమైన నాగుపాము

**భయాందోళనకు గురైన సిబ్బంది, గ్రామస్తులు**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరం గత కొద్ది రోజులుగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా సాగుతున్న కంటి వెలుగు శిబిరంలో సోమవారం నాగుపాము ప్రత్యక్షం కావడంతో గ్రామస్తులు, వైద్య సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. ఉదయం పది గంటలకు ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం మధ్యాహ్నం 1గంటల వరకు కొనసాగుతున్న తరుణంలో కంటివెలుగు శిబిరం ప్రాంగణంలోని నాగుపాము ప్రతక్ష్యం కావడంతో అక్కడికి వచ్చిన గ్రామస్తులు, సిబ్బంది హావాక్కయి పరుగులు పెట్టారు. ఈ సంఘటనను తెలుసుకున్న హెల్త్ సూపర్‌వైజర్ మాలోతు కిషన్ చాకచక్యంగా ఓ గోనె సంచిలో బందించి స్థానిక చెరువు సమీపంలో వదిలి వేశారు. దీంతో వైద్య సిబ్బందితోపాటు కంటి పరీక్షకు వచ్చిన గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు. కంటి వెలుగు శిబిరం లెంకపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతుండగా పంచాయతీ ప్రాంగణంలో ఈ పాము ప్రత్యక్షమైన సంఘటన చోటు చేసుకుంది.

## రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

*పాలకుర్తి, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమం మండలకేంద్రంలోని అంగడి చౌరస్తా వద్ద నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ పాలన వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. సీఎం కేసీఆర్ అమలుకాని హామీలను ఇస్తు ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం వల్ల దాదాపు 134సంక్షేమ పథకాలు అమలు కావడం జరుగుతుందని వాటివల్ల పేదలు, రైతులు అభివృద్ధి చెందుతున్నారని, దేశంలో శాంతి పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, దుబ్బా రాజశేఖర్, నిరంజన్‌రెడ్డి, రవికుమార్, సోమేశ్వర్, వెంకన్న, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కడియంకు కృతజ్ఞతలు తెలిపిన పోగుల సారంగపాణి

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :*

మండలంలోని చాగల్లు గ్రామంలో జాతీయ రహదారి వ్దదనుంచి మంచినీళ్ల బావి వరకు దాదాపు 500మీటర్ల పొడవుసీసీరోడ్డు నిర్మాణానికి 30లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులనుంచి 30లక్షలు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంజూరు చేయించడం జరిగింది. ఈమేరకు సోమవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి సీసీరోడ్ల పనుల గురించి కొలతలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాగల్లు గ్రామాభివృద్ధికి సీసీరోడ్డు పనులకు నిధులు మంజూరు చేసి సహకరించిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, కోఆప్షన్ సభ్యులు యాట వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి అశ్విన్‌కుమార్, కారోబార్ చిరంజీవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరకాల వార్త

## ఉత్తమ బూత్ లెవెల్ అవార్డును అందుకున్న సురేష్

రాయపర్తి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కారోబార్ కందికట్ల సురేష్ రాష్ట్ర స్థాయి ఉత్తమ బూత్ లెవల్ అధికారిగా ఎన్నికయ్యారు. కొత్తూరు గ్రామ పంచాయతీలో వంద శాతం ఆధార్ కార్డులను స్వీకరించి కొత్త ఓటర్లను నమోదు చేసినందుకు గాను రాష్ట్ర ఎన్నికల కమీషన్‌చే అవార్డులను సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదుగా పదివేల రూపాయల నగదుతో పాటు మెమోంటో ప్రశంసా పత్రం అందుకున్నారు.

## సేవా పురస్కార్ అవార్డును అందుకున్న మాజీ సైనికులు

భూపాలపల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)



భాగ్యనగర్ శివాజీ సేవా సమితి నిర్వహించిన ఛత్రపతి మహారాజ్ సేవా పురస్కార్ అవార్డులను జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన మాజీ సైనికులు అందుకున్నారు. భూపాలపల్లి జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు అభిషేక్ కుమార్ గుప్త, ప్రధాన కార్యదర్శి కంకణాల జనార్దన్‌రెడ్డిలు అవార్డులను అందుకోగా పలువురు అభినందనలు తెలిపారు. కార్గిల్ యుద్ధ సమయంలో దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన సైనికులకు ఈ అవార్డు రావటం పట్ల సంఘం అధ్యక్షుడు బేతోజు మురళీకృష్ణ సంతోషం ప్రకటించారు.

## తాడి కార్పోరేషన్ నుండి ఆర్థిక సహాయం

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

భూపాలపల్లి మండలం నాగారం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటిచెట్టు నుండి పడి గాయపడ్డ గీత కార్మికుడు తాటి వెంకట్రాజం గౌడ్‌కు సోమవారం బీసీ సంక్షేమ శాఖ, తాడీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో రూ. 15 వేల చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, పాముకుంట్ల రవీందర్‌గౌడ్, సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, నాయకులు మారగోని లక్ష్మయ్యగౌడ్, బుర్ర నారాయణగౌడ్, జగదీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణీలో వచ్చిన సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణీలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణీలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సైతం సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## వైఎస్ షర్మిల ప్రజా పోరాటాన్ని ప్రభుత్వం ఆపలేదు

భూపాలపల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)



వైఎస్సార్ టిపి అధినేత్రి వైఎస్ షర్మిల ప్రజా పోరాటాన్ని బిఆర్ఎస్ పార్టీ ఆపలేదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించి వినతి పత్రం అందజేశారు. అనంతరం కిషన్ మాట్లాడుతూ వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్రలో వస్తున్న అపూర్వ స్పందన చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీకి మింగుడు పడటం లేదని అన్నారు. పాదయాత్ర చేస్తున్న షర్మిలను పలుమార్లు అడ్డుకొని అరెస్ట్ చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. అరెస్ట్‌లతో పాదయాత్రను అడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కస్తూరి రమేష్, మధుకర్‌రెడ్డి, కుమారస్వామి, తిరుపతి, నరేష్, సతీష్, శ్రీధర్, పవన్‌కుమార్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనకు సిద్దంగా ఉండాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

భూపాలపల్లి ఏరియాలో ఈనెల 23న తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటిఆర్ పర్యటన ఉన్నందున సింగరేణి అధికారులు ఇందుకు సిద్దంగా ఉండాలని సింగరేణి డైరెక్టర్ బలరాం అధికారులను ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి ఏరియాలో కార్మికుల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను ఈనెల 23న మంత్రి కేటిఆర్ ప్రారంభించటకు వస్తున్నందున ఇందు కోసం తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా డైరెక్టర్ బలరాంతో పాటు భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారం తెలిపారు.

## నేత్రపర్వంగా గణపేశ్వరుని గ్రామోత్సవం

గణపురం, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)



శివరాత్రి పర్వదిన సందర్భంగా శివ కళ్యాణ మహోత్సవ గట్టం పూర్తి కావడంతో సోమవారం రాత్రి శ్రీ భవాని సహిత గణపేశ్వర స్వామి వారి ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. కోగుళ్లలో ప్రారంభమైన స్వామివారి ఊరేగింపు పురవీధుల గుండా మహిళల కోలాటాల మధ్య బాణాసంచా కాల్చుతూ కొనసాగింది. ఈసందర్భంగా గ్రామంలో మహిళలు మంగళహారతులతో ఎదురేగి శివపార్వతులకు ఘన స్వాగతం పలికారు. ఊరేగింపు సందర్భంగా భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అర్చకులు నరేష్ అందజేశారు.

## రేవంత్ రెడ్డి బస కోసం భారీ ఏర్పాట్లు

చిట్యాల, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)



టిపిసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తలపెట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర మంగళవారం సాయంత్రం నాటికి మండలంలోని చల్లగరిగ గ్రామానికి చేరుకుంటుంది. రేవంత్ రెడ్డి చల్లగరిగ గ్రామంలో బస కోసం భారీ ఏర్పాట్లు చేశారు. 22న చల్లగరిగ నుండి నవాబుపేట వరకు పలు గ్రామాలలో జోడో యాత్ర సాగుతుందని పార్టీ శ్రేణులు తెలిపారు. రేవంత్ రెడ్డి జోడో యాత్రను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు, చింతకుంట రామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మధు వంశీ కృష్ణ పిలుపునిచ్చారు.

## కీర్తీరెడ్డి కమ్యూనిస్టుల చరిత్ర తెలుసుకొని ఆరోపించాలి

కోల్‌బెల్ట్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)



పేదల పక్షాన నిలిచి నిరంతరం పోరాటం చేసేది సీపీఐ మాత్రమే అని, భూపోరాటాల ద్వారా అనేక మందికి ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సీపీఐకు చెందుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం రావినారాయణరెడ్డి భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ చేసిన పోరాటాలు తెలియక బీజేపి నాయకురాలు కీర్తిరెడ్డి తమ పార్టీపై చేసిన ఆరోపణలను వెనక్కు తీసుకోవలని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు అనేక భూపోరాటాలు చేపట్టి పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించటం జరిగిందని, ఈ క్రమంలో అసత్యపు ఆరోపణలు చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. ఆరోపణలను బేషరతుగా వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సోత్కు ప్రవీణ్, క్యాతరాజు సతీష్, కొరిమి సుగుణ, కుడుదుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష విరమించిన మైనింగ్ ఉద్యోగులు

భూపాలపల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త)

కేటికే ఓసీపీ 3లో జరిగిన గని ప్రమాదంకు బాధ్యున్ని చేస్తూ మైనింగ్ స్టాఫ్ ఉద్యోగి సాదుల ప్రకాష్‌ను సింగరేణి యాజమాన్యం డిస్మిస్ చేయగా నిరసన వ్యక్తం చేస్తూ తిరిగి ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ సోమవారం జీఎం కార్యాలయం ముందు నిరసన దీక్షను చేపట్టారు. ఈ దీక్షలో టీబీజీకేఎస్, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, బిఎంఎస్, సిఐటియు నాయకులు టి రాంచందర్, ఎండి రాజ్‌మహ్మద్, సుధాకర్, రఘుపతిరెడ్డి, సమ్మిరెడ్డి, అప్పాని శ్రీనివాస్, సుదర్శన్, రాజేష్‌బాబు, ఆసిఫ్‌పాషా, శివమూర్తి, రాజన్న ఆధ్వర్యంలో సుమారు 80 మంది మైనింగ్ సిబ్బంది దీక్ష చేపట్టారు. అనంతరం సింగరేణి డైరెక్టర్ బలరాం, ఎన్‌వికే శ్రీనివాస్‌లకు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాధుల ప్రకాష్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకుంటామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో అప్పాని శ్రీనివాస్, మోటపలుకుల రమేష్, గడిపే చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. మైనింగ్ స్టాఫ్ దీక్షలకు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ మద్దతు పలికారు.



# భవన నిర్మాణానికి స్థలం నిధులు కేటాయించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు

**- రాష్ట్ర అధ్యక్షుడిగా చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం హైదరాబాద్ రామాంతపూర్‌లోని త్రిషూల్ కన్వేన్షన్ హాల్లో నిర్వహించగా ఈ సమావేశానికి వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ, ట్రస్ట్‌కు సంబంధించినటువంటి విషయాలపై చర్చించారు. విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడిగా చెట్టుపల్లి శివాజీ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు, తిరిగి ఎన్నికయ్యారు. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా దిగంబరరావు క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా మారుజోడు రాంబాబు, రైతు సంఘం చైర్మన్ మోర్తాల చందర్‌రావు, ఉద్యమ కమిటీ చైర్మన్‌గా సోమిడీ అంజన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. త్వరలో వివిధ కమిటీల అధ్యక్షులు పూర్తి స్థాయిలో కమిటీలను నియమించడం జరుగుతుందని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రతినిధ్యం కల్పించి, కమిటీలను భలోపేతం చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీలు కుల గౌరవం పెరిగే విధంగా, కుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తామని, సుమారు 40 కోట్ల విలువైన ఎకరం స్థలం, ఒక కోటి రూపాయలను భవన నిర్మాణం కోసం కేటాయించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. 23 జిల్లాల నుండి విచ్చేసిన ప్రతినిధులచే ఏర్పడిన నూతన కమిటీకి పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, 23 జిల్లాల నుండి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కుల పెద్దలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండో రోజూ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త :





ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ రెండో రోజూ ఇల్లెందు మున్సిపాలిటీల్లోని పలు వార్డుల్లో సోమవారం పర్యటించారు. ఆదివారం ఒకటి నుంచి మూడు వార్డులో పర్యటించి ప్రజాసమస్యలు తెలుసు కున్న ఎమ్మెల్యే సోమవారం నాలుగు నుంచి ఎనిమిదో వార్డు వరకు పర్యటించారు. పలు వార్డుల్లో ఎక్కువ మంది డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కావాలని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే వివరించారు. కొన్ని చిన్న గొందులకు సీసీ రోడ్లు నిర్మించాలని విన్నవించారు. డ్రైనేజీలను రోజువారీగా శుభ్ర పరచడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నాలుగు నుంచి ఎనిమిది వార్డుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటించారు. పలువురు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రకటించిన నిధుల కేటాయింపుపై ఆయా వార్డుల కమిటీ సభ్యులు, వార్డు కౌన్సిలర్లు, ఇతర పెద్దల సూచన మేరకే పనులు నిర్ణయిస్తారని తెలిపారు. రెండు రోజుల్లోనే 24 వార్డులు పర్యటించాలని ఎమ్మెల్యే నిర్ణయించగా, వార్డుల్లోని వీధుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు వింటుంటే రెండు రోజుల్లో కేవలం ఎనిమిది వార్డులు పర్యటించ గలిగారు. మరో 12 వార్డుల్లో రేపు పర్యటించే అవకాశం ఉంది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైఎస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, కమీషనర్ అంకుషావలి, డీఈ రచ్చ రామకృష్ణ, ఆయా వార్డు కౌన్సిలర్లు, వార్డు కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# కొమరారంలో 20వ రోజుకు చేరిన నిరాహారదీక్షలు

ఇల్లెందు, ప్రభాతవార్త :



కొమరారంను మండల కేంద్రంగా, ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఇల్లెందు మండలం కొమరారంలో చేపట్టిన నిరాహారదీక్షలు సోమవారానికి 20 రోజులైంది. సోమవారం కొమరారం ఉప సర్పంచి కాంపాటి ప్రసాద్, కుల పెద్దలు కాంపాటి వెంకటేశ్వర్లు, కాంపాటి జగ్గలు, కాంపాటి కృష్ణయ్య, చొప్పదండి ముత్యం, కాంపాటి సంజీవరావు, కుమ్మరి గోపాల్, కాంపాటి లాజర్, కుంజ కృష్ణనడిగోటి వీరస్వామిలు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షా కార్యక్రమాన్ని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి పూనెం కుమార్, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ వసంతరావు, తుడుందెబ్బ మండల కార్యదర్శి ఇరుప రామస్వామి, జిల్లా నాయకులు ఈసం నరసింహారావు, మూతి వీరభద్రం, కొమరారం పోస్ట్ మాస్టర్ అనుగోజు సుభాష్, పోలారం పోస్టు మాస్టర్ పోట్ల క్రాంతి కుమార్,సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి గుర్రం పుష్పరాజు, కొమరారానికి చెందిన వ్యాపారి పొద్దుటూరు కృష్ణలు ప్రారంభించారు. కొమరారాన్ని మండలంగా ఏర్పాటు చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి అన్ని వసతులు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం వసంతరావు విమర్శించారు. ప్రజాపంథా ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు తుడుందెబ్బ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు.

# అర్ధశాస్త్ర విభాగంలో చిలుసాని రాజుకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :



సిర్పూర్ కాగజ్‌నగర్‌లో అర్ధశాస్త్ర ఆచార్యుడుగా పనిచేస్తున్న చిలుసాని రాజుకు అర్ధశాస్త్రంలో చేనేత రంగంపై ప్రపంచీకరణ ప్రభావం అనే అంశంపై పరిశోధనకు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి డాక్టరేట్‌ను ప్రకటించారు. పర్యవేక్షకులుగా తెలంగాణ ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ తుమ్మల పాపిరెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు, అధ్యాపకులు, సోదరులు, శ్రేయోభిలాషులు, కాకతీయ యూనివర్శిటీ కాంట్రాక్టు లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ తదితరులు అభినందించారు.

# వివాహిత మహిళ అదృశ్యం

గార్ల, ఫిబ్రవరి20 ప్రభాతవార్త:



మండల పరిధి కొత్తపోచారం గ్రామానికి చెందిన పొన్నెకంటి వెంకటలక్ష్మీ గత రెండు రోజుల నుండి అదృశ్యమైందని భర్త పొన్నెకంటి రామకృష్ణ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై బా వెంకన్న తెలిపారు. భర్త రామకృష్ణ అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు.




# బండాను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హైదరాబాద్ శాసనమండలి కౌన్సిల్‌హాల్‌లో శాసన మండలి డిప్యూటి చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన డా.బండా ప్రకాష్‌ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణగౌడ్, ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బండా ప్రకాశ్‌కి ఈ పదవి ఇచ్చినందున ముఖ్యమంత్రి కేసిఆర్‌కి బీసీ సంక్షేమ సంఘం నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్యయాదవ్, బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి




ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

సాంగీక సంక్షేమ హాస్టల్స్, పోస్టు మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థినీ విదాద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు నెల నెల అందించి, కనీస సౌకర్యాలు కల్పించాలని హాస్టల్‌లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై వెంటనే న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై చట్ట రిత్యీ చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికారులకు హాస్టళ్లను పర్యవేక్షించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సోమవారం ప్రజావాని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, నరేష్, రాజు, ప్రసంగి, కుమార్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధశాస్త్ర విభాగంలో ఈదునూరి వెంకటేశ్వర్లుకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :



కేయూ అర్ధశాస్త్ర విభాగంలో ఎమైరింగ్ ట్రెండ్స్ ఇన్ కన్‌సంప్షన్ ప్యాటర్న్స్-ఎ స్టడీ ఇన్ రూరల్ ఏరియాస్ అనే పరిశోధక గ్రంథానికి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు ఈ గ్రంథాన్ని ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్, రిటైర్డు ప్రొఫెసర్ తుమ్మల పాపిరెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారు. డాక్టర్ వెంకటేశ్వర్లును ప్రొఫెసర్స్ సురేష్‌లాల్, విజయబాబు, విజయ, మోహన్‌రెడ్డి, సాదురాజేష్, విద్యాసాగర్, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

నర్సంపేట వార్త

# ప్రజలకు ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధి లేని ముఖ్యమంత్రి కేసీఆర్

*నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నారని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు పాల్గొన్నారు. ప్రజా గోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్లో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ అధ్యక్షతన మున్సిపాలిటీ పరిధిలోని 154,155,156 బూత్‌ల శక్తి కేంద్ర ఇంచార్జి కందగట్ల నాగరాజు, శక్తి కేంద్రం బూత్ అధ్యక్షులు పుట్ట రాజు ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు మాట్లాడుతూ ప్రజలకు కేసీఆర్‌కు గాని బిఆర్ఎస్ ప్రభుత్వానికి గాని ప్రజల మీద ఎలాంటి గౌరవం కానీ బాధ్యత కానీ లేకుండా ప్రవర్తిస్తున్నారని, పథకాలను ఇవ్వడమే తప్ప వాటి అమలులో చిత్తశుద్ధి చూపించడం లేదన్నారు, అదే చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇప్పటివరకు చేసింది లేదని అలాగే రైతుల కష్టాలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి మాట్లాడుతూ ప్రధాని



నరేంద్రమోదీ ప్రజలకు ఎంతో ప్రయోజకరంగా ఇస్తున్న పథకాలను ఫసల్ భీమా యోజన, ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలను ఇక్కడ అమలు చేయట్లేదని మండిపడ్డారు. ఒక్క కుటుంబానికి ఉపయోగపడే ప్రభుత్వం కావాలా, ప్రజలందరికీ ఉపయోగపడే ప్రభుత్వం కావాలా అని ప్రజలు అడిగారు కేసీఆర్‌ల ప్రదాని నరేంద్రమోదీకి ప్రజలే కుటుంబమని ప్రజల కోసం అద్భుతమైన పథకాలను ఇస్తున్న భారతీయ జనతా పార్టీని ఎన్నికలు ఎప్పుడొచ్చిన దీవించి ఆశీర్వదించాలని పేరు పేరున కోరారు. పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజును బిఆర్ఎస్ నాయకులు పోటిపడి వందల కోట్లు ఖర్చు పెట్టి రకరకాలుగా నిర్వహించడం జరిగింది. గురుకులాల్లో పేద పిల్లలకు పురుగులన్నం పెడుతున్నారు. విద్య మీద, పిల్లల భవిష్యత్తు మీద ఎలాంటి దృష్టి పెట్టకపోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పుట్ట కవిత, 153 బూత్ అధ్యక్షులు కందికట్ల శివ, అందె వెంకటేశ్వర్లు, కూనమళ్ళ పృద్వీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత ఉన్నత స్థాయిలో గణితం సబ్జెక్ట్ సమావేశం

*నెక్కొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



నెక్కొండ మండలంలోని చంద్రుగొండ కాంప్లెక్స్‌లో నెక్కొండ మరియు చెన్నారావుపేట మండలాల ప్రాథమికొన్నత, ఉన్నత స్థాయిలో గణితం సబ్జెక్ట్ యందలి సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రెండు మండలాల గణితశాస్త్ర ఉపాధ్యాయులు



హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గణితంకు సంబంధించిన అన్ని విషయాలను సమగ్రంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సారయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీధర్, ఆర్‌టి గా లోకేశ్వర్‌రావు, కుమారస్వామి, రమేష్, ప్రమోద్ మరియు సిఆర్‌పి రమేష్, శ్రీనివాస్ చారిలు పాల్గొన్నారు.

## రెండో విడుత దొంతి పాదయాత్రను విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండలంలోని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి చేపట్టే రెండో విడుత పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 బుధవారం మండలంలోని దస్తగిరిపల్లి, ముచ్చింపుల, రంగాపురం, ధర్మరావుపల్లి, బోలోనిపల్లె గ్రామాలలో మాధవరెడ్డి పాదయాత్ర కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దొంతి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, మండల కార్యదర్శి జట్టి రాంమూర్తి, బొట్ల ఇంద్రసేనా, భద్రయ్య, రాజు, సర్వేశం, పోషాలు, శంకరయ్య, శ్రీనివాస్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

*నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

పల్లె ప్రగతి పనుల్లో భాగంగా చేపట్టిన పనుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని దస్తగిరిపల్లి ముచ్చింపుల, ముచ్చింపుల తండా గ్రామాల్లో పల్లె ప్రగతి పనులను ఆయన సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇందులో భాగంగా క్రీడా మైధానాలను, మన ఊరు మనబడి పనులను పరిశీలించిన అనంతరం త్వరితగతిన పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నర్సరీలోని మొక్కలను పసిబిడ్డలాగా కాపాడాలని రాభోయే వేసవిలో నర్సరీలకు తగినంత నీడను ఏర్పాటు చేయాలన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.



## అక్రమ వెంచర్లో హద్దురాళ్ల తొలగింపు

*నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

దినదినాభివృద్ధి చెందుతున్న నర్సంపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో అక్రమ వెంచర్లు జోరుగా వెలుస్తున్నాయి. ఈ క్రమంలో మాదన్నపేట రోడ్డు సర్వే నెంబర్ 111/1లో అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు ప్రారంభించడంతో రెవిన్యూ అధికారులు సోమవారం సందర్శించి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల్లో అనుమతులు లేకుండా కొంత మంది ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో ప్లాట్లు చేసి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అక్రమ లేఔట్లు చేస్తే చర్యలు

*దుగ్గొండి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

అక్రమ లేఔట్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి వైనాల రాజు అన్నారు. మండలంలోని గిర్నిబావి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మకాలు, కొనుగోలు చేస్తే గ్రామపంచాయతీ నుండి అనుమతులు తప్పకుండా తీసుకోవాలన్నారు. జీవో నెంబర్ 67 పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్లాట్లు కొని నిర్మాణం చేపట్టే ముందు గ్రామపంచాయతీ నుండి తప్పకుండా అనుమతులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్

*ఖానాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

ప్రత్యేక రాష్ట్రమని ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి సాధించుకుంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాగంపేట, కొత్తూరు, రంగాపురం, ధర్మారావుపేట, బాలుతండాలో హాత్‌సే హాత్ జూడో యాత్రలో భాగంగా పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే కాళేశ్వరం, మిషన్‌భగీరథ పేర్లతో నాలుగు లక్షల 30వేల కోట్లు అప్పుల పాటు చేశాడని దీని ఫలితంగానే ఉద్యోగులకు సరైన సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని అన్నారు. సీఎం కేసిఆర్ రాష్ట్రంలో చేసిందేమి లేదని



దేశానికి చేస్తానని బయలుదేరుతున్నాడని ఎద్దేవా చేశారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని అన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలెండర్లు అందిస్తామని ఉపాధిహామి పథకాన్ని రైతులకు అనుసంధానం చేసి రైతు కూలీలకు అండగా ఉంటామని అన్నారు. పంట పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు భరోసా ఇస్తామని అన్నారు. అందుకు గాను ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, వీరమనేని సాగర్‌తో పాటు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేయండి

## గిరిజనుల వినతులను స్వీకరించిన పీఓ పీవో అంకిత్

ఏటూర్‌నాగారం,ఫిబ్రవరి 20,(ప్రభాతవార్త):

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు పలు వినతిపత్రాలను పీవో అంకిత్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పీవో అంకిత్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన కబ్బాక రాజు, పూనెం నాగేష్, మంకిడి నాగేష్, పాయం నర్సింహారావు తదితరులు తమకు తమకున్న పోడు భూములకు 2008వ సంవత్సరంలో ఆర్ఎఫ్ఆర్ పట్టాలు వచ్చాయని అట్టి మా భూములలో ఛతీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన గొత్తి కోయలు గుడిసెలువేసుకొని ఉన్నారని, మా భూముల వద్దకు వెళ్లిన ప్రతి సారి గొడవకు దిగుతున్నారని దయచేసి మా సమస్య పరిష్కరించి మా భూములు మాకు ఇప్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఎస్టీలలో ఇతర కులస్తులను చేర్చారని, పోడు భూములు సాగుచేసుకుంటున్న వారికి హక్కు పత్రాలు కల్పించాలని, చట్ట బద్దత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి





తొలగించాలని కోరారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్కాటింగ్, గైడింగ్ ప్రోగ్రామ్స్ ను అభివృద్ధి చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలో రూ. 31లక్షల 8 వేల 820 మంజూరు చేశారని ఈ నిధులను సద్వినియోగ పరచడానికి అనుమతిస్తూ స్కాటింగ్ అండ్ గైడింగ్ మెటీరిల్‌ను సెంట్రలైజ్ సిస్టమ్ ద్వారా తీసుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలకు పంపించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. గోవిందరావుపేట మండలంలోని పస్ర నాగారం గ్రామానికి చెందిన పోరిక సుమలత సీఆర్‌టిగా విధులు మహబూబాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్నాన్నని నాకు తాడ్వాయి ఆశ్రమ స్కూల్ డిప్టేషన్ పై అవకాశం కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఏటూర్‌నాగారం మండలంలోని చల్పాక గ్రామానికి చెందిన తాటి జానకమ్మ ఐటీడీఏ నుంచి బోరు మరియు మోటర్ మంజూరు చేశారని, కంరెంటు లైన్‌కు ఏఆర్ఐ పర్మిషన్ లెటర్ కావాలని కోరుతున్నారని పర్మిషన్ లెటర్ ఇప్పించాలని వినితిప్రతం అందజేడంతో పలువురు తమ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ వినతిపత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంత రావు, ఎస్ఓ. రాజ్ కుమార్, ఇఇ హేమలత, మేనేజర్ శ్రీనివాస్, పీహెచ్ఓ. రమణ, ఆర్టీ కల్చర్ ఆఫీసర్ భారతి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా వేణుగోపాల్

ములుగు, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఓడెల వేణుగోపాల్ పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావులు ఉత్తర్వులు ఇవ్వగా ములుగు జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డిలు నియామక ఉత్తర్వులు అందజేశారు. వేణుగోపాల్ పీఆర్టీయుటిఎస్ సంఘంలో ప్రాథమిక సభ్యుడిగా ఉంటూనే సంఘానికి ఎనలేని సేవ చేశాడు. ఆయన సేవలను గుర్తించిన మండల, జిల్లా నాయకత్వం రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర కార్యదర్శిగా పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్ రావులకు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, యాకుబ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో సంఘం పటిష్టానికి తాను మరింత కృషి చేస్తానని తెలిపారు. కాగా రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన వేణుగోపాల్‌ను మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం, ప్రధాన కార్యదర్శి అడిచర్ల రాజయ్య, వెంకటాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు నూనె ప్రవీణ, పోలు లావణ్య, కొంపల్లి జమునలు అభినందించారు.



# గిరిజన సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

ములుగు, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త

గోవిందరావుపేట మండలం మొద్దుల గూడెం గ్రామానికి చెందిన కూలీలు తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామంలో ఇటీవల ఆటో ప్రమాదానికి గురై ఎల్లబోయిన సునీత, బానోత్ జ్యోతిలు మృతి చెందగా మిగతా కూలీలు తీవ్ర గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న గిరిజన సంక్షేమ సేవా సమితి జిల్లా యూత్ అధ్యక్షుడు జేపి నాయక్ జన్మదినం సందర్భంగా ప్రమాద బాధితులకు గిరిజన సంక్షేమ సేవా సమితి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటి సభ్యుడు, పత్తిపల్లి ఎంపీటీసీ నూనావత్ మహేశ్ నాయక్ ఆధ్వర్యంలో పస్రా ఎస్సై కరుణాకర్ రావు చేతుల మీదుగా మృతుల కుటుంబాలకు 50 కిలోల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. గాయపడిన కూలీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి వారికి ధైర్యం నూరి పోశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట వైద్యాధికారి చంద్రకరన్, మహబూబాబాద్ జిల్లా యూత్ అధ్యక్షులు భూక్య మోహన్, ఎంపీటీసీ రాం చందర్, నాయకులు రమేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, సురేష్, రాజు నాయక్, తులసీ రాం, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.



# నాభూమిని కబ్జాచేస్తే నేను ఎలా బతకాలి

ఎల్కతుర్తి (ప్రభాతవార్త ఫిభ్రవరి 20:

మండల కేంద్రంలోని గోపాల్ పూర్ నివాసి తాళ్ల లక్ష్మి(70) తన భైమిని కబ్జా చేశారని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసునట్లు తెలిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని సర్వేనంబర్503పై బిలో 484 గజాల ఇంటి స్థలం ఉందని అందులో 300గజాల స్థలాన్ని సానబోయిన తిరుపతి తండ్రి సమ్మయ్య కు విక్రయించానని తెలిపారు. మిగతా 184 గజాల స్థలాన్ని నేను ఊర్లో లేనిది చూసి గతంలో ఆ భూమిని కోన్న వ్యక్తి మొత్తం స్థలాన్ని ఆక్రమించాడని ఆవేధన వ్యక్తం చేశారు. సదరు వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో, ఎంపిడివో గ్రామ కార్యదర్శికి పిర్యాదు చేశానని విచారణ జరిపి నా స్థలం నాకు ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు

# ములుగు వార్త

## రామప్పలో అలరించిన అగ్నిగుండం

వెంకటాపూర్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త :



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రామప్ప దేవాలయంలో సోమవారం తెల్లవారు జామున అగ్నిగుండాలు నిర్వహించారు. ఈ అగ్నిగుండాలు భక్తులను అలరించాయి. అగ్నిగుండాల్లో పూజారులు పూజలు నిర్వహిస్తుండగా భక్తులు అగ్ని గుండం నుండి నడిచారు. అగ్ని గుండం ద్వారా నడిస్తే ఎంతో పుణ్యం ఉంటుందని భక్తులు స్నానమాచరించి శంభో శంకర అంటూ నడిచారు.

## ఐటిడిఏ కార్యాలయంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల డైరీ ఆవిష్కరణ

ఏటూరునాగారం (ప్రభాతవార్త:



సోమవారం ఏటూరునాగారం ఐటిడిఏ కార్యాలయంలో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డైరి 2023ని ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ ఐఏఎస్, ఏపీఓ వసంతరావు సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర అధ్యక్షులు ఎల్.శ్రీరాములు, జిల్లా బాధ్యులు, ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి పులుసం శ్రీనివాస్, మహబూబాబాద జిల్లా అధ్యక్షులు పి.గంగు, బి.ఎరులల్, రాష్ట్ర బాధ్యులు ఎం.నాగేశ్వర్‌రావు, కే.శ్రీనివాస్, యు.సారంగపాణి, మహిళా కార్యదర్శి డి.రేవంతి తదితరులు పాల్గొన్నారు.

## వాసంపల్లి విజయ్‌ను పరామర్శించిన మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజునేత

కన్నాయిగూడెం (ప్రభాతవార్త:



సోమవారం కన్నాయిగూడెం మండల కేంద్రంలో వాసంపలిలన విజయ్ భార్య నిర్మల అనారోగ్యకరణంగా చనిపోయిన సమాచారం తెలుసుకున్న బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ డాక్టర్ జాడి రామరాజునేత వాసంపల్లి విజయ్‌ను పరామర్శించారు. ఈ పరామర్శలో గుర్రెవుల బూతు అధ్యక్షులు బొగ్గుల భాస్కర్, ఏటూరునాగారం బీజేపీ ఉపాధ్యక్షులు కర్నె సంపత్, సురేందర్, వసంపల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని
# పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్స్

### బోధనలో టిఎల్ఎం వినియోగించాలి
### పాఠ్య పుస్తకాల ఆధారంగా బోధన చేయాలి
### స్టేట్ అబ్జర్వర్ తిరుమల మనోహర చారి

**ములుగు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా లోని పలు పాఠశాలల్లో సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకుల బృందం తిరుమల మనోహర చారి ఆధ్వర యంలో కా ్వలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి తో కలిసి సోమవారం తొలిమెట్టు కార్యక్రమ తీరును, 10 వ తరగతి విద్యార్థుల నిర్వహణ తీరును పరిశీలించడం జరిగింది.వెంకటాపూర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్, ఎంపీపీఎస్ వెంకటాపూర్ ములుగు మండలంలోని ములుగు జిహెచ్ఎస్, గోవిందరావుపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ చల్వాయి, ఎంపీపీఎస్ చల్వాయి, కెజిబివి చల్వాయి, మోడల్ స్కూల్ చల్వాయి, జడ్పీహెచ్ఎస్ నార్లపూర్ పాఠశాలలను వారు సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేట్ అబ్జర్వర్ తిరుమల మనోహర చారి మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ చేయాలని, నూతన ప్రశ్న పత్రం పైన విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ప్రీ ఫైనల్ పరీక్షల తరువాత తప్పని సరిగా తల్లి దండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని చర్చించాలని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని, బోధనోపకరణాలు తయారు చేసుకొని బోధనాభ్యసన చేయాలని సూచించారు. మాసాంతపు పరీక్షలను నిర్వహించి ఫలితాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ సందర్శనలో ఎస్ఆర్జీ అమరవాది రాఘవాచార్య, సముద్రాల శ్రీనివాసా చారి, వెంకటాపూర్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల




## బాధితులకు న్యాయం చేయడమే పోలీస్ కర్తవ్యం
### జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవర్



**మహబూబాబాద్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భాదితుల నుండి పిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించడంతోపాటు బాధితులకు భరోసాగా నిలబడి న్యాయం చేయడమే పోలీస్‌ల కర్తవ్యం అని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం అనునిత్యం పోలీసులు పనిచేస్తున్నారని, సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే ప్రతి పోలీస్ అధికారి పనిచేయాలని, బాధితుల పిర్యాదులపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

**-మహిళా పోలీస్‌ను అభినందించిన ఎస్పీ:**

మహాశివరాత్రి పర్వదినాన కురవి మండలకేంద్రంలోని వీరభద్రస్వామి కళ్యాణమండపంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన భానోత్ నిర్మాల అనే మహిళ ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లగా అక్కడే విధులు నిర్వహిస్తున్న గూడూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా పోలీస్ రాధిక చాకచక్యంగా వ్యవహరించి ఆమె ప్రాణాలు కాపాడినందున జిల్లా పోలీస్ కార్యాలయంలో రివార్డు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, డి ఎస్పి రమణబాబు, సిఐ రవికుమార్, ఎస్సై రాము తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు పట్టు వస్త్రాలు, ప్రసాదం అందజేసిన సిఎన్నార్

**కాటారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం రోజు వారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పూజలు నిర్వహించారు. 2024పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బారతదేశ ప్రధానిగా కావాలని, భారతదేశ ప్రజలందరికీ వారి శక్తి సామర్థ్యాలతో భారతదేశ ప్రజలందరిని కంటికిరెప్పలా చూసుకోవాలని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి సన్నిధి, త్రివేణి సంగమ నది తీరాన ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో శ్రీ మహ మృత్యుంజయ జప సహిత యాగం పురోహితుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. కాగా సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను వారి స్వగృహంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మహ మృత్యుంజయ జప సహిత యాగ పట్టు వస్త్రాలు, ప్రసాదం, స్వామి వారి విబూదిని అందజేసినట్లు తెలిపారు.



## పది పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాదించాలి



**కురవి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:**

షెడ్యుల్ ప్రకారం ప్రిపెర్‌చేసుకొని పట్టుదలతో చదివి పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని రైతువేదికలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నదతపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. జివితాలు మారాలంటే ఉత్తమ విద్యతో మంచి ఫలితాలు సాధించడమే మార్గమమని కలెక్టర్ అన్నారు. అలసత్వం వహించకుండా పరీక్షలకు సన్నదం కావాలని అన్నారు. తల్లిదండ్రులకు బహుమతి సాదించిపెట్టాలంటే అది మంచి ఉత్తీర్ణత సాదించనప్పుడే సాద్యమవుతుందని అన్నారు. ఇంట్లో ఎటువంటి పరిస్థితులు ఉన్నా, ఎన్ని ఆటంకాలు ఎదురైనా మంచి ఫలితాలు సాదించాలనే ధృడసంకల్పంతో మంచి ఫలితాలు సాదించాలన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న ఐదు పాఠశాలలోని 249మంది విద్యార్థులు పట్టుదలతో చదవి 100శాతం ఫలితాలు సాదించాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, తహశీల్దారు ఇమాన్యుల్, ఎంపిడివో సరస్వతి, ప్రధానోపాద్యాయుడు కె.జయసాగర్, నిష్ణాతులైన జిల్లా రిసోర్స్ పర్సన్ ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎఐసిసిలో బెల్లయ్యనాయక్‌కు చోటు

**ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్**



అఖలభారత కాంగ్రెస్ పార్టీలో(ఏఐసిసి) సభ్యులు కాంగ్రెస్ అదివాసీ జాతీయ ఉపాద్యక్షులుగా ఉన్న బెల్లయ్యనాయక్‌కు అఖిలభారత కాంగ్రెస్ పార్టీలో (ఏఐసిసి) సభ్యులుగా ఎన్నికైనారు.కాంగ్రెస్ బలోపేతం కోసం నిర్మాణాత్మకంగా పనిచేస్తూ జాతీయనాయకుల వద్ద కూడా గుర్తింపును పొందిన బెల్లయ్యనాయక్‌కు ఈ పదవి దక్కింది. అదేవిదంగా రాహుల్ జోడోయాత్రలో కూడా పూర్తిగా పాదయాత్రలో పాల్గొన నేత .దీనికి తోడు దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న గిరిజన ప్రాంతాలలో పర్యటించడం వారితో సమావేశాలు ఏర్పాటు చెయ్యడం గిరిజన జిల్లాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చెయ్యడంలో తన దైన శైలిలో ముందుకుపోవడం మొత్తంగా బెల్లయ్యనాయక్ పనితీరును గుర్తించిన అదిష్టానం ఏఐసిసిలోకి అవకాశం కల్పించింది. తనకు ఏఐసిసిలో చోటు కల్పించిన ఎఐసిసి జాతీయఅద్యక్షులు మల్లిఖార్జన ఖర్గే, సోనియాగాంధీ,రాహుల్‌గాంధీ,కేసి వేణుగోపాల్, మాణిక్యరావుథాక్రే, రోహిత్‌చౌదరీ, నదీమ్‌జవిద్, బోజరాజు, రేవంత్‌రెడ్డి, భట్టివిక్రమార్క, మదుయాష్కీగౌడ్, దామోదర్‌రాజనర్సింహాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.నాకు ఇచ్చిన ఈ పదవిని పార్టిని బలోపేతం చెయ్యడంకోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు.

## మూడేళ్ల ముచ్చటగా మారిన బిటి రోడ్డు
### బిటి పోయింది..కంకర తేలింది

**గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలోపం, క్వాలిటీ కంట్రోల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఓ బిటి రోడ్డు నిరి ్మంచిన కొద్ది సంవత్స రాలకే శిథిలమవుతున్న పరిస్థితి గూడూరు శివారులో నెలకొని ఉంది. మూ(డే)న్నాళ్ల ముచ్చటగా మారిన ఈ రోడ్డు పరిస్థితి గిరిజన ప్రాంతాల అభివృద్ధి పట్ల అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఉన్న చిత్తశుద్దిని ప్రశ్నిస్తోంది. ఇదే కాకుండా మండలంలోని పలు బిటి రోడ్ల పరిస్థితి ఇదే విధంగా ఉండడం గమనార్హం. ఐటిడిఎ ఏటూర్‌నాగారం పరిధిలో ట్రైబల్ సబ్‌ప్లాన్ (టిఎస్‌పి) పథకం కింద ఐదేళ్ల క్రితం (2016-17 ఆర్థిక సంవత్స రం) మండలంలో కొన్ని బిటి రోడ్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా గూడూరు శివారులో విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో మహబూబాబాద్ ఎన్‌హెచ్ నుండి కలకత్తతండా, కేశ్యతండాల మీదుగా భద్రు తండా వరకు కూడా కూడా బిటి రోడ్డు మంజూరైంది. ఇందు కొరకు ఐటిడిఎ రూ.75 లక్షలు మంజూరు చేసింది. రోడ్డు మంజూరైన సమయంలో పనులు కొంత ఆలస్యంగా చేపట్టగా నిర్మాణం పూర్తయిన మూడేళ్లలోనే రోడ్డుపై చాలా చోట్ల బిటి లేచిపోయి కంకర తేలింది. రోడ్డంతా గుంతలమయంగా మారింది. బిటితో పాటు కేశ్వతండా వద్ద కొంత నిడివిలో నిర్మించిన సిసి రోడ్డు మాత్రం ఇప్పటికీ బాగానే ఉంది. ఆ ప్రాంతంలో ఎప్పటికీ రోడ్డుపై నీరు నిలిచే పరిస్థితి ఉన్న నేపథ్యంలో ఆ తండా వరకు సిసి రోడ్డు నిరి ్మంచారు. గిరిజన తండాలను కలుపుతూ నిర్మించిన రహదారి నాలుగు కాలాల పాటు ఉండాల్సి ఉండగా కొద్ది సంవత్స రాలకే ధ్వంసం కావడం విమర్శలకు కారణమైంది. నిర్మాణ సమయంలో ఇంజనీరింగ్ అధికారులు సరైన ధృష్టి సారించక పోవడం వల్లనే నాణ్యతలోపం చోటు చేసుకుందని, దాని వల్లనే రోడ్డు త్వరగా



దెబ్బతినిపోయిందని అంటున్నారు. ఐటిడిఎ అధికారులు శిథిలమైన ఈ రోడ్డును పరిశీలించి మళ్లీ బిటి వేసి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**పూర్తి కాని అప్రోచ్‌రోడ్డు...**

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఈ తండా రోడ్డుకు నిరి ్మంచాల్సి న అప్రోచ్‌రోడ్డు నిర్మాణం కూడా ఇంతవరకు జరగలేదు. ఎన్‌హెచ్ రహదారి కొత్తగా నిర్మించిన తరుణంలో ఆ రహదారి మార్గంలోని అన్ని గ్రామాలకు చెందిన రోడ్లను కలుపుతూ అప్రోచ్ రోడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇందులో భాగంగా అ ప్రోచ్ రోడ్డు నిర్మాణం కొరకు రోడ్డు లింక్ వద్ద ఎన్‌హెచ్ కాంట్రాక్టర్ కంకర పోసి వదిలేసారు. దానిపై బిటి వేయకపోవడం వల్ల అక్కడ రోడ్డు ప్రమాదకరంగా మారింది. ద్విచక్రవాహనదారులు అప్రోచ్ రోడ్డు వద్ద ఇబ్బందులు పడుతున్నారు. అప్రోచ్ రోడ్డును కూడా పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని మూడు తండాల వాసులు కోరుతున్నారు.

## వర్కింగ్‌జర్నలిస్టులకు ప్లాట్లు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లుకేటాయించాలని కలెక్టర్‌కు వినతి

**జనగామ, ఫిబ్రవరి20ప్రభాతవార్త :**

వర్కింగ్‌జర్నలిస్టులకు ప్లాట్లు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లుకేటాయించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యకు వినతి అందచేశారు. సోమవారం జనగామ జిల్లా వర్కింగ్ యూనియన్ అధ్యక్షులు జాల రమేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.భిక్షపతి, సీనియర్ పాత్రికేయుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యను కలిసి వర్కింగ్‌జర్నలిస్టులకు ప్లాట్లు, డబుల్‌బెడ్‌రూం ఇండ్లుకేటాయించాలని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు అర్హతగల వారికి ప్లాట్లు, రెండుపడకల గదుల ఇండ్లు కేటాయించాలని కోరారు.

# కంటి వెలుగు కార్యక్రమం కమీషన్ల కోసమే

**..రాష్ట్ర ప్రజల ప్రాణాలతో ఆటలాడితే ఊరుకోం**
**..ఆప్తమాలజిస్ట్ లేని కంటివెలుగు కార్యక్రమం ఎందుకు**
**..క్వాలిఫైడ్ వైద్యులతో కంటి వెలుగు నిర్వహించాలి**
**..తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కసుమ సతీష్ బాబు**

*వరంగల్ ప్రభాతవార్త ఫిభ్రవరి 29:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు కుంటి వెలుగుగా అవిటి వెలుగుగా మారిందని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కసుమ సతీష్ బాబు అన్నారు. సోమవారం బిజెపి శ్రేణులతో కలిసి కంటి వెటుగు హాస్పత్రిలో వైద్యులను సంప్రదించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే కంటి వెలుగు సెంటర్లల్లో కంటి ఆపరేషన్ వైద్యులు లేరని ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కంటి వెలుగు కార్యక్రమం కమీషన్ల కోసమేనని వంద రోజుల పేరుతో వందల కోట్లు సంపాదంచు కోవడమే తప్పా ప్రజలకు ఏం ప్రయోజనం లేదని అన్నారు. కంటి వెటుగు కార్యక్రమంతో తెలంగాణ ప్రజలను మరో మారు రాజకీయంగా మోసం చేయాలని కెసిఆర్ చూస్తున్నాడని కంటి వెలుగు కుంటి సాకులకు ప్రజలు ఎవరూ మోసపోయే పరిస్థితిలో లేరని అన్నారు. కంటి వెలుగు సెంటర్లల్లో పనిచేసే అప్తమాలజిస్టులకు ప్రభుత్వ హాస్పత్రిలో పని చేసే అప్తమాలజిస్టులకు సంభందం లేకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడమేనని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని వంద రోజులు నిర్వహిస్తామని ప్రచారం చేస్తున్న ప్రభుత్వం కంటి వెలుగు పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు మాత్రమే ఇవ్వడమే జరుగుతుందని అన్నారు. కంటి వెలుగు సెంటర్లల్లో కంటి పరీక్షలు నిర్వహించి ఆఫరేషన్ చేయగలిగే అప్తమాలజిస్టు వైధ్యులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నామమాత్రపు వైధ్యులతో కంటి వెలుగు కారక్రమం నిర్వహించడం అంటేనే తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని అరోపించారు. నాలుగు వారాలుగా వరంగల్ రీజనల్ కంటి హాస్పత్రిలో ఆఫరేషన్ థియేటర్ రిపేరులో ఉంటే కంటి వెలుగు కార్యక్రమంలో ఎవరికి కంటి ఆఫరేషన్లు చేస్తున్నారో తక్షణమే స్థానిక ఎమ్మెల్యే వరంగల్ ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేవారు. రాష్ట్రంలో నిర్వహంచే కంటి వెలుగు సెంటర్లల్లో మెరుగైన వైధ్యులను నియమించాలని తెలంగాణ ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దని అన్నారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యాక్షులు కనుకుంట్ల రంజిత్, సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్వర్లు, 32డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్, మైధం వీరస్వామి, తుమ్మ రమేశ్, చేతన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తి మండలంలో ప్రజా గోస బిజెపి భరోస సమావేశం

*హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 20:*



మండల కేంద్రంలోని యాదవ్ నగర్‌లో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జి మారపల్లి రాంచద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శక్తి కార్నర్ సమావేవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్థానికి కార్పోరేటర్ గురుమూర్వి శివకుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టాలని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా గోస బిజెపి భరోస కార్యక్రమంతో బిఆర్ఎస్ అక్రమాలను ప్రజలకు తెలపాలని అన్నారు. నియోజక వర్గ స్థాయిలో అధికార పార్టీ ఎమ్మెల్యేతో పాటు అనుచరులు నాయకుల అక్రమాలను ప్రజలకు తెలపాలని ఇంచార్జీలకు, బూతు అధ్యక్షులకు పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్, మంహిళామోర్చా అధ్యక్షురాలు గొడిశాల లలిత, బూత్ అధ్యక్షులు దాడి శ్రీనివాస్, కుంబార్కర్ సాయికిరణ్, వెలుగటి రంజిత్ రెడ్డి, ఆకుతోట సాంబయ్య, మారం తిరుపతి, మారం బన్నీ, బిజెపి కార్యకర్తలు స్థానికి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 20:*



మండల కేంద్రంలోని ఆరెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మేకల స్వప్న అన్నారు. సోమవారం గ్రామ సర్పంచ్ బూర్గుల రామారావు ఆద్దర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానికి ఎంపిపి ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ కంటి వెలుగు ఒక బృత్తర కార్యక్రమం అని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకుని కళ్ల అద్దాలు, మందులు అవసరమైన శస్త్ర చికిత్స చేయించుకోవాలని, వైధ్యాధికారులకు సహాకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశం ఇంకో నెలరోజుల పాటు అందుబాటులో ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబందిత అధికారులకు పిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, బావుపేట సర్పంచ్ దాట్ల రాము, ఆరెపల్లి ఉప సర్పంచ్ డా.జావెద్ హైమద్, తదితర కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**..సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి**

*మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 20:*




ఈ నెల 12తారీకునుండి గ్రామ పంచాయితి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పాలకుర్తి నుండి సాగుతున్న పాదయాత్రకు మద్దతుగా సోమవారం వరంగల్‌లో సిఐటియు జిల్లా కమిటి ఆధ్ధర్యంలో పది ఖిలోబీటర్ల పాదయాత్ర నిర్వహించి జిల్లా కలెక్టర్ డా.బి గోపికి వినతి పత్రం అందజేశారు. ఎంజిఎం సెంటర్ నుండి గ్రామ పంచాయితీల అధ్యక్షుడు ఉప్పలయ్య ఆద్వర్యంలో మొదలైన పాదయాత్రలో జిల్లా ఉపాధ్యాక్షుడు ఇనుముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల కోద్దీ గ్రామ పంచాయితీల్లో వెట్టి చాకిరి చేస్తున్న కార్మికులకు పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలని కారోబార్, బిల్ కలెక్టర్లకు, స్పెషల్ స్టేటస్ మల్టీ వర్సెస్ వర్క్ విధానం రద్దుచేసి జివో నంబర్ 60 ప్రకారం పారిశుద్ధ కార్మికులకు జీతాలు పెంచాలన్నారు. నాలుగు వేల మూడు వందల ఎనభై కోత్త గ్రామ పంచాయితీలు ఏర్పాటు చేసి 2011 జనాభా లెక్కల ప్రకారం సిబ్బందిని నియమించక పోవడం ఇప్పటికి విధులు నిర్వహిస్తున్న ఉధ్యోగులకు భద్రత కరువైందని అన్నారు. కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు సరిగా రావడం లేదని వారికి ఇచ్చే అరకొరా జీతాలతో కార్మికుల కుటుంబాలు బ్రతక లేక పోతున్నాయని అన్నారు. గ్రామ సువరిపాలన, గ్రామ జ్యోతి హరితహారం. గ్రామ అభివృద్ధి, గ్రామ రక్షిత మంచినీటి, విధ్యుత్ సహాకారం, పరిశుభ్రత, డ్రైనేజీ, రోడ్లను ప్రజా అవసరాలకు అనుగునంగా తీర్చిదిద్దుతున్న కార్మికులకు 4యాక్ట్2 భై 94 కింద రద్దుచేసి గ్రామ పంచాయితి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు గున్నాల ప్రబాకర్, ఉపెందర్, అప్పాజి, వాణి, రాధిక, మేకల సరిత, మురళి, కిరణ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## మల్లన్న సన్నిధిలో పర్వత వాహనసేవ

*ఐనవోలు,ప్రభాతవార్త*



మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు ఉదయం పర్వత వాహనసేవ, గవ్యాంతపూజలు, రుద్రహోమం, చండీహోమం, మృగయాత్రధ్వాజాఆవారోహణ. నిత్యోపాసన, బలిహరణ, పూర్ణహుతి, ధ్వజారోహణ, చూర్మోత్స వం, వసంతోత్స వం, త్రిశూలనిస్నానం, అవబ్బుదు రాత్రి పవళింప సేవ, పుష్పోత్స వం, ఏకాంతసేవ పండిత ఆశీర్వచనం పండిత సన్మానం కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు ఉత్స వ విగ్రహాలను పర్వత వాహనసేవలో మాడవీదుల్లో ఊరేగించారు. కార ్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, అర్చకులు నందనం భానుప్రసాద్‌శర్మ, నరేష్‌శర్మ, నందనం మధుశర్మ, వేదపారాయణదారు గట్టు పురుషోత్తమశర్మ, విక్రాంత్, వినాయక జోషి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని సందర్శించిన ఎంపీడీవో

*ఐనవోలు,ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని నర్స రీని ఎంపీడీవో వెంకటరమణ సోమవారం సందర్శించి పరిశీలించారు. నర్స రీలో పెరిగిన మొక్కలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండలు విపరీతంగా కొడుతున్న తరుణంలో ఉదయం సాయంత్రం మొక్కలకు నీరు అందించాలని నర్స రీ నిర్వాహకులకు సూచించారుపండ్ల మొక్కలు ఇంటింటికి ఇవ్వాలన్నారు. గ్రామంలో నాటిన ప్రతి మొక్క పెరిగే విధంగా అందరు కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా పెరుమాండ్లగూడెం గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్ను కుమా రస్వామి, కార్యదర్శి కిషోర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్‌లో కంటి వెలుగు కార్యక్రమం

*మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 20:*

వరంగల్ జిల్లా మామునూర్ లోని నాలుగవ బెటాలియన్ పోలీస్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం అసిస్టెంట్ కమాండెంట్ డి.నరెందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ లు కలిసి ప్రారభించారు. ఈ సంధర్బంగా అసిస్టెంట్ కమాండెంట్ డి.నరెందర్ రెడ్డి, మాట్లాడుతూ కంటి వెలుగు ఒక బృత్తర కార్యక్రమం అని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకుని కళ్ల అద్దాలు, మందులు అవసరమైన శస్త్ర చికిత్స చేయించుకోవాలని, వైధ్యాధికారులకు సహాకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐదవ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ పెదబాబు, డా.గోపాల్ రావు, కంటి వెలుగు మెడికల్ అధికారి డా.మౌనిక, డా.మోహన్ సింగ్, డా.విజయ్ కుమార్, ప్రియదర్శిని, పురుషోత్తం రెడ్డి, ఎవిఎన్ రెడ్డి, చంద్రన్న, నాగేశ్వర్‌రావు, రాజ్‌కుమార్, అశోక్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ఆధార్ లింకేజ్ లక్ష్యం పూర్తిచేసిన వారిని సన్మానించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాష్ట్రస్థాయి స్పెషల్ సమ్మరి రివిజన్ -2023లో 90శాతంకు పైగా ఆధార్ లింకేజ్ లక్ష్యం పూర్తిచేసిన వారిని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సన్మానించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోజనగామ జిల్లాలో ఈఆర్వో స్టేషన్‌ఘన్‌పూర్ కృష్ణవేణి, ఉత్తమ బీఎల్వో రాయపర్తి మండలం పోలింగ్‌స్టేషన్ 171 కందికట్ల సురేష్‌కుమార్‌లను రాష్ట్ర ఎన్నికల సంఘం నగదు ప్రోత్సాహంతోపాటు ప్రశంసాపత్రం అందించి వారి సేవలను గుర్తించిందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సూచనల మేరకు స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల నియమ నిబంధనల మేరకు ఆధారన లింక్, డోర్ టు డోర్ సర్వే అన్ని సంబంధిత కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం



సమయంలోగా పూర్తిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన స్టేషన్‌ఘన్‌పూర్ ఈఆర్వో కృష్ణవేణి, బీఎల్వో కందికట్ల సురేష్‌లను నగదు ప్రోత్సాహం ప్రశంసాపత్రం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్‌లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని, ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఈఆర్వోలను బీఎల్‌ఓలను కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఎన్నికల విభాగం అధికారి పి.శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

## ఈ కుబేరులో పేరుకపోయిన బిల్లులు వెంటనే చెల్లించాలి

పాలకుర్తి, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :



ట్రెజరీల్లో ఆమోదం పొందినవప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఈ కుబేరులో బిల్లులు పేరుకపోయాయని వాటిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని టీపీటీఎఫ్ ఇజిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు సప్లమెంటరీ బిల్లును పీఆర్సీ బకాయిలుసెలవు వేతనాలు మెడికల్ రియంబరస్సమెంట్, రిటైర్మెంట్, బెనిఫిట్స్ జీపీఎఫ్ వంటి బిల్లులన్నీ ట్రెజరీలో ఆమోదంపొంది నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయుల ఖాతాల్లో నగదు జమకావడం లేదని అన్నారు. ఆర్థికసంవత్సరం ముగింపు దశలో ఆదాయపు పన్ను రిటర్ను సమర్పించే సందర్భంలో వ్యక్తిగత ఖాతాలో నగదు జమ కాకుండాట్రెజరీలో ఆమోదం పొందినవి కాబట్టి ఆ మొత్తాన్ని ఆదాయంలో చూపించి పన్ను కట్టాలంటు అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఈనగదు ఈసంవత్సరం మార్చి 31లోగా ఖాతాలో జమ అవుతుందో లేదో తెలియదు కానీ ఈ సంవత్సరం పన్ను కట్టాల్సి రావడం ఆందోళన కలిగించే అంశమని ఆయన అన్నారు. గత ఏడాది మార్చి31లోగా నగదు విడుదల కాకపలు బిల్లులు రీవ్యాలిడేట్ చేయించుకోవాల్సి వచ్చిందని, ఈ ఏడాది అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే ఇప్పటివరకు ట్రెజరీల్లో ఆమోదం పొంది రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులకు సంబంధించిన నగదును వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.

## ఛత్రపతి శివాజీసేవా పురస్కారం అందుకున్న కల్నల్ డాక్టర్ భిక్షపతి

జనగామ టౌన్, ఫిబ్రవరి20ప్రభాతవార్త :



ఛత్రపతి శివాజీ సేవా పురస్కారం 2023ను జనగామకు చెందిన ప్రముఖ వైద్యులు కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అందుకున్నారు. భాగ్యనగర్ శివాజీ సేవాసమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపి వివేక్, వెంకటస్వామి చేతుల మీదుగా కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ముదిరాజ్ అందుకున్నారు. ఆర్మీలో ఉన్నప్పుడు యుద్ధసమయంలో కీలకపాత్ర పోషించారని, వీరజవాన్‌గా పనిచేసి వెలకట్టలేని విలువైన సేవలను గుర్తించి ఛత్రపతి శివాజీ సేవాపురస్కారం 2023కు ఎంపికచేశారు. ఈసందర్భంగా భిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ పురస్కారం అందచేసిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. భిక్షపతికి పురస్కారం రావడంపట్ల జనగామ జిల్లాలోని కవులు, కళాకారులు, వైద్యులు, యువకులు, ప్రజాసంఘాలు హర్షం వ్యక్తంచేశాయి.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీచైర్మన్

చిల్పూర్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో కన్నుమూయిన వెంకటయ్య మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళుల ర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేసి ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో సంపత్‌రెడ్డితోపాటు చిల్పూర్ మండల రైతు కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, నాయకులు ఇల్లందుల సుదర్శన్, మండల నాయకులు రంగురవి, ఇతర నాయకులు పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న గోడను తొలగించాలని కలెక్టర్‌కు వినతి

జనగామ టౌన్, ఫిబ్రవరి20ప్రభాతవార్త :

జనగామ పట్టణ మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ ఆధ్వర్యంలో వార్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్న ప్రహరీగోడను తొలగించి రోడ్డును క్లియర్ చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌లకు ప్రజలతో కలిసి గ్రీవెన్ సెల్‌లో వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ మాట్లాడుతూ 17వార్డులో కమిటీ హాల్ నుంచి సంజయ్‌నగర్ వెళ్లే దారిలో అడ్డంగా గోడను నిర్మించి వార్డు ప్రజలు అటు ఇటు రాకపోకలు లేకుండా నిర్మాణం చేపట్టారని ఇటువైపు ఎవరింట్లో అయినా ఏదైనా శుభకార్యం జరిగినా ఎవరైనా చనిపోయినా మిగిలిన వాళ్లు మొత్తం ఆరోజు మొత్తం ఇంట్లోనుంచి బయటకు వెళ్లకుండా ఉండాల్సి వస్తుందని తెలిపారు. జనగామ మున్సిపల్ వాటర్ సప్లయ్ పైపులైన్లు కూడా దానికిందే ఉన్నాయని, గతంలోనే మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసి సీసీరోడ్డు నిర్మాణం చేసిందని, నల్లకనెక్షన్ పైపులైన్ కట్టిన గోడ నిర్మాణం కింద సీసీరోడ్డు డ్రైనేజీ మున్సిపల్ నల్ల పైపులైన్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల రాంనర్సయ్య, కందికొండ చంద్రయ్య, ఏల సురేష్, కూరపాటి రాజ్‌చంద్ర, ముగ్గం గణేష్, కందికొండ సత్తమ్మ, కూరపాటి మాధవి, కేమిడి యశోద, ముగ్గం రాజమణి, పండుగ రమ, చంద్రకళ పాల్గొన్నారు.



## వార్త కథనానికి స్పందన

### - బాధిత కుటుంబానికి రూ.11వేలు అందచేత

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :



మండలంలోని తానేదార్‌పల్లి గ్రామ ఎనిమిదవ వార్డుసభ్యుడు మాచర్ల రాజు గత కొంతకాలంగా లివర్‌వ్యాధితో, అతని కొడుకు మాచర్ల శ్రీరామ్ బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. వారి చికిత్స నిమిత్తం 25లక్షలు అవసరం ఉన్నందున దాతలు సహకరించాలని కోరుతూ సోమవారం వార్త దినపత్రికలో వెలువడిన కథనానికి స్పందించిన హైదరాబాద్ వాస్తవ్యులు మరిపెల్లి కార్తిక్ రూ.11వేలు బాధిత కుటుంబానికి మంగళవారం అందచేశారు. ఇల్లు గడవడమే కష్టంగా ఉండగా తమకు వచ్చిన జబ్బులకు చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని, తాము భయంకరమైన వ్యాధులతో బాధపడుతు చికిత్స నిమిత్తం సహాయం చేసే దాతల గురించి ఎదురుచూస్తున్నామన్నారు. దీనావస్థలో ఉన్నటువంటి తండ్రి కొడుకులను ఆదుకోవడానికి దాతలు ఎవరైనా ఉంటే రాజు అకౌంట్ నెంబర్ 62262936754కు, ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్‌బీఐ ఎన్0021353 నంబర్ అలాగే 991431121 / 9989219271 నెంబర్లకు ఫోన్‌పే లేదా గుగుల్‌పే ద్వారా పంపించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ప్రతిపక్షాలు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలి

### - ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :

ప్రతిపక్షాలు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హెచ్చరించారు. డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారెపాక రవి అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కొత్తబిచ్చగాడు పొద్దెరగడన్నట్లు చెట్టుపేరు చెప్పుకుని కాయలమ్ముకున్నట్లు నియోజకవర్గంలో పదిసంవత్సరాల నుంచి ప్రతిపక్షాలు నిర్వీర్యం అయిపోయాయని విమర్శించారు. ప్రజాసమస్యలపై మాట్లాడాలి కానీ వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. తూముల వద్ద నిద్రపోయి సాగునీరు తెప్పించింది తానేనని



తెలిపారు. అధికార పార్టీ ప్రతినిధి తానేనని ప్రతిపక్షాల పాత్రకూడా తనదేనని అన్నారు. ఐదు సంవత్సరాలలో బీజేపీ, కాంగ్రెస్‌పార్టీల కార్యాచరణ లేదని విమర్శించారు. పాదయాత్రలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావడంలేదని, స్థానిక ఎమ్మెల్యేలను తిట్టడమే టార్గెట్ చేసుకుని పాదయాత్రలు చేయడం హాస్యాస్పదమన్నారు. కేసీఆర్ ప్రధాని కావాలని దేశప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు ఎంత గాయిగత్తర చేసినా ప్రజలు తమ వెంట ఉన్నారని ప్రజాతీర్పును గౌరవిస్తామన్నారు. తప్పులు జరిగితే చూపిస్తే వాటిని సరిదిద్దుకుంటామన్నారు. ఈనెల 27న నియోజకవర్గంలోని థర్డ్‌ఫేజ్‌లో ఎగువ ప్రాంతాలకు సాగునీరు అందించడానికి 133కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, కీసర, వేలేరు, నారాయణగిరి కూడలిలో పనులకు మంత్రి కేటీఆర్‌తో శంకుస్థాపన చేయించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్షాలు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని ఈసందర్భంగా హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ రడపాకసుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, చిల్పూర్‌గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, వారాల రమేష్, భూక్యరమేష్‌నాయక్ పాల్గొన్నారు.

# కాటారం వార్త

## ఒడిపిలవంచలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*కాటారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ఒడిపిలవంచలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ కోడి రవి కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ రవి కుమార్ మాట్లాడుతూ..కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిభిరం నిర్వాహకులు కంటి పరీక్షలు చేసుకున్న అర్హులైన వారికి తగిన మందులు, పరీక్షలతో పాటు కండ్లజోడ్లను అందజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాటారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి అపర్ణ, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ట్రస్మా జిల్లా కార్యవర్గం ఎన్నిక

**-జిల్లా అధ్యక్షుడిగా సాంభయ్య**

**-జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీరమనేని సంపత్ రావు**

*కాటారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



ట్రస్మా(తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) జిల్లా నూతన కార్యవర్గం సోమవారం ఎన్నికయ్యింది. కాటారం మండలకేంద్రంలోని వివేకానంద హైస్కూల్‌లో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో పరిశీలకులు నాగుల దేవేందర్ రెడ్డి, చీర్ల శ్రీనివాస్ రెడ్డిల సమక్షంలో కరస్పాండెంట్‌లు నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా ఉడత సాంభయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీరమనేని సంపత్ రావు, జిల్లా కోశాధికారిగా నూకల శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులుగా జనగామ కార్తీక్ రావు, సంయుక్త కార్యదర్శిగా కటకం రాజు, ఈసీ మెంబర్‌లుగా ఎంఎం శశి, మంజుల, హరీష్, భానుచందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## పూర్తి పారదర్శకంగా కేసు విచారణ జరపాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

కేసు నమోదు నుండి చార్జ్‌షీట్ వరకు ప్రతి విషయంను కూలంకషంగా పరిశోధన చేసి విచారణ చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల విషయంలో ఇన్వేస్టిగేషన్ చేసేటప్పుడు ఏవిధంగా చేపట్టాలి, ఏఏ అంశాలు క్రోడికరించాలనే విషయంలో వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం విచారణ చేసి కేసులను చేదించాలని, కేసుల్లో శిక్షల శాతం పెంచాలని, ప్రతి కేసులో క్వాలిటి ఇన్వేస్టిగేషన్ చేయాలని సూచించారు. అనంతరం ప్రజా దివస్‌లో భాగంగా పిర్యాదులను స్వీకరించి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు రాములు, రాంమోహన్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్‌లు రాజిరెడ్డి, వాసుదేవరావు, రాజేశ్వర్‌రావు, వెంకట్, కిరణ్, రంజిత్‌రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# లైటింగ్ సిస్టంను పునరుద్ధరణ చేయాలని వినతి

*కాటారం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలితో పాటు కొత్తపల్లి గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగన పనిచేయకపోవడంతో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను వివరిస్తూ లైటింగ్ సిస్టంను త్వరగా పునరుద్ధరణ చేయాలని కాటారం యంపిడిఓ పెదిదన ఆంజనేయులుకు బిఎస్‌పి కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా బొడ్డు రాజబాబు, ఎండి మౌలానా మాట్లాడుతూ..కాటారం ప్రధాన కూడలి, కొత్తపల్లి కూడలిలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం మూన్నాళ్ల ముచ్చటగా మారిందని, వరంగల్ నుండి కాటారం మీదుగా కాళేశ్వరం వరకు నూతనంగా నిర్మాణం చేపట్టిన జాతీయ రహదారి 353సి ద్వారా వేలాదిమంది ప్రయాణీకులు వందలాది వాహనాలతో నిత్యం ప్రజల రాకపోకలు సాగిస్తున్నారు. అయితే లక్షలాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేసి ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం అధికారుల నిర్లక్ష్య ధోరని వల్ల విద్యుత్ శాఖకు చెల్లించవలసిన బకాయి చెల్లించకపోవడంతో ఆశాఖ వారు విద్యుత్ నిలిపి వేయడం జరిగిందని తెలిపారు. దీనితో కాటారం, కొత్తపల్లి ప్రధాన రహదారులు చీకటిమయంలో మగ్గుతున్నాయి. పదుల సంఖ్యలో వాహనదారులు ప్రమాదాలకు గుఇరకావడం జరుగుతుందని తెలిపారు. చీకట్లో వివిధ షాపుల్లో దొంగతనాలు జరిగిన సంగటనలు ఉన్నాయి. ప్రజలు చీకటి పడితే నిత్యావసర వస్తువులు కొనుగోలుకు రాకపోవడంతో వ్యాపారంలో నష్టం వస్తుందని వ్యాపారులు వాపోతున్నారు. తక్షణమే జాతీయ రహదారుల సంస్థ అధికారులు, నాయకులు స్పందించి సకాలంలో విద్యుత్తు బకాయిలు చెల్లించి కాటారం, కొత్తపల్లిలో సెంట్రల్ లైటింగ్ సిస్టంను పునరుద్ధరణ చేయాలని బిఎస్‌పి పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో సెక్టార్ అధ్యక్షులు బీరెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనపై సమీక్ష

*భూపాలపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

ఈనెల 23న భూపాలపల్లి నియోజక వర్గంలో తెలంగాణ రాష్ట్ర మంత్రుల పర్యటన సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, సింగరేణి డైరెక్టర్ బలరాం ఆద్వర్యంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 23న భూపాలపల్లి నియోజక వర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటిఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, గిరిజన శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ హాజరు అవుతున్నందున పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ సమీక్షలో అడిషినల్ కలెక్టర్ టిఎస్ దివాకర, జీఎం బళ్లారి శ్రీనివాసరావు, పంచాయతిరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శైలజ, ఎంఆర్ఓ ఎండి ఇక్బాల్, ఎంపిడిఓ అరుందతి, ఇంచార్జీ కమీషనర్ అవినాష్ తదితరులు పాల్గోన్నారు. అనంతరం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో సభ నిర్వహిస్తున్నందున ఏర్పాట్లను సోమవారం సాయంత్రం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి పరిశీలించారు.



## మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



ఈనెల 23న తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటిఆర్‌తో పాటు భూపాలపల్లి నియోజక వర్గంలో పర్యటిస్తున్నందున విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, 23వ వార్డు కౌన్సిలర్ మేకల రజితమల్లేష్‌లు కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డులో కౌన్సిలర్ మేకల రజితమల్లేష్ అద్యక్షతన జరిగిన సమావేశంలో జనార్ధన్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కేటిఆర్ పర్యటన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలకాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్రకుమారస్వామి, తాటి అశోక్, బిబి చారి, బైరెడ్డి లక్ష్మారెడ్డి, ఎండి ఖరీం, దొంగల ఐలయ్య, బట్టు సంపత్, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు. అంతకుముందు పట్టణంలోని పలు కాలనీలలో బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.



# ప్రమాద భీమా చెక్కులనందజేసిన బిఆర్ఎస్ నాయకులు

*మల్హర్‌రావు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*




ప్రమాదవశాత్తు మరణించిన మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన పుల్లూరి లంగారావు, ఎడ్లపల్లి గ్రామానికి చెందిన తాళ్ల శ్రీమతి అనే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన రూ. 2లక్షల చెక్కులను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్, మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులకు సోమవారం బిఆర్ఎస్ మండల నాయకులు అందజేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశంలోనే కార్యకర్తలకు అండగా ఉంటున్న ఒకటి రెండు పార్టీల్లో బిఆర్ఎస్ పార్టీ ఒకటన్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షునితో పాటు, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, మండల నాయకులు యాదగిరి రావు, తాజోద్దిన్, కో-ఆప్షన్ సభ్యుడు ఆయూబ్ ఖాన్, రమేష్, సమ్మయ్య, ముత్తయ్య, పోచయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన అలవెన్స్‌ల సాధనకు పోరాటం

## గనుల వద్ద బిఎంఎస్ నిరసన

భూపాలపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

దేశంలోని బొగ్గు గని కార్మికులకు మెరుగైన అలవెన్స్‌ల సాధన కోసం పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలోని పలు గనుల వద్ద బిఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టిన అనంతరం సంబందిత సింగరేణి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ 11వ వేజ్‌బోర్డు సమావేశాను సత్వరమే నిర్వహించాలని బిఎంఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మూడు రోజుల పాటు ఆందోళన, నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈనెల 19 నుండి 21 వరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో భాగంగా సోమవారం భూపాలపల్లి ఏరియాలోని



గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద నిరసన కార్యక్రమంను చేపట్టడం జరిగిందని అన్నారు. కార్మికులలో పెరుగుతున్న ఆగ్రహం కారణంగా 11వ వేతన ఒప్పందంను పూర్తి చేయాలని ఆందోళనకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. ఈనెల 21న సింగరేణి వ్యాప్తంగా జీఎం కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమంను చేపట్టనున్నారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి క్వార్టర్స్‌ను రాజకీయ జోక్యంతో ఇతరులకు కేటాయించరాదని, తాత్కాలిక వసతి కోసం బ్యారక్స్‌లో నివసిస్తున్న కార్మికులకు ఇంటి అద్దె చెల్లించాలని, భూపాలపల్లి ఏరియాలో అకారణంగా డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని, కేటికే 8వ గనిలో జరిగిన ప్రమాదంకు బాధ్యత వహించి డిస్మిస్ చేసిన మైనింగ్ స్టాఫ్‌కు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని గనులలో ప్రైవేట్ సంస్థలతో బొగ్గు వెలికితీత పనులను నిలిపివేసి శాశ్వత కార్మికులతో ఉత్పత్తి చేయాలని, భూగర్భంలో పనిచేస్తున్న కార్మికులకు పనిస్థలాలలో మెరుగైన వసతులు, పనిముట్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజేందర్, రఘుపతిరెడ్డి, పని రమేష్, అల్లం శ్రీనివాస్, లక్‌పతి, భాస్కర్, గట్ల మల్లారెడ్డి, రఘుపతిరెడ్డి, సాంబయ్యగౌడ్, బత్తుల స్వామి, మల్లేష్, అటుకుల రాజిరెడ్డి, జనార్ధన్, సదానందం, యూసుఫ్, రేణుకుంట్ల మల్లేష్, కటకం శ్రీనివాస్, కదారి శంకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కేటిఆర్ కార్మికులకు సమాధానం చెప్పాలి

కోల్‌బెల్ట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

కేటిఆర్ సింగరేణి కార్మికులకు స్పష్టమైన సమాధానం చెప్పిన అనంతరం భూపాలపల్లి నియోజక వర్గంలో పర్యటన చేయాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సీఎం కేసిఆర్ భూపాలపల్లి ప్రాంతంలో పర్యటించిన సమయంలో అనేక వాగ్దానాలను కార్మిక కుటుంబాలకు ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదన్నారు. సుభాష్‌కాలనీ, కృష్ణకాలనీ వాసులకు ఇళ్ల పట్టాలను రెగ్యూలరైజేషన్ చేయాలని, ప్రతి సింగరేణి కార్మికులకు 250 గజాల చొప్పున ఇంటి స్థలంను కేటాయించాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలో కార్మికుల కోసం సింగరేణి నిర్మించిన క్వార్టర్స్‌ను కార్మికులకు మాత్రమే కేటాయించాలని, ఇతరులకు కేటాయిస్తే పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. సింగరేణి ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య ఆరోగ్య సిబ్బంది నియామకం చేపట్టాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకుల పి రాజేందర్, రఘుపతిరెడ్డి, అశోక్, మధుకర్‌రెడ్డి, వేణుగోపాల్, జనార్ధన్, బండి శ్రీనివాస్, కృష్ణ, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి బస ఏర్పాట్లను పరిశీలించిన జిఎస్ఆర్

చిట్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యఊడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ఈనెల 22న మండలంలో కొనసాగనుంది. మండలంలోని చల్లగరిగ గ్రామంలో రేవంత్‌రెడ్డి బస ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈమేరకు సోమవారం నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు బస ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..రైతాంగ సమస్యల పరిష్కారం, బడుగు బలహీన వర్గాలు, శ్రామికులు ఎదుర్కొంటున్న కష్టాలను పరిష్కరించేందుకు తమ నేత రేవంత్ రెడ్డి జోడో యాత్ర చేపట్టినట్లు చెప్పారు. మంగళవారం సాయంత్రం నాటికి చల్లగరిగ గ్రామానికి చేరుకుంటుందని చెప్పారు. మంగళవారం రాత్రి బస అనంతరం 22న చల్లగరిగ, జూకలన, తిరుమలాపురం మీదుగా వెంకట్రావుపల్లి(సి), చిట్యాల, ఏలేటి రామయ్యపల్లి, నవాబుపేట నుండి మొగుళ్లపలిలన వరకు సాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు, నాయకుఉలు, కార్యకర్తలు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు తిరుపతి, జిల్లా నాయకులు ముకిరాల మధు వంశీ కృష్ణ, నాయకులు మూల శంకర్, గడ్డం కొమురయ్య, శ్రీనివాస్ నాయక్, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## కేటిఆర్ పర్యటనకు హెలిప్యాడ్‌ను పరిశీలించిన జిల్లా ఎస్‌పి

గణపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈనెల 23న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు రానున్న సందర్భంగా గణపురం మండలకేంద్రంలో హెలిప్యాడ్‌ను జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి సోమవారం పోలీసులతో కలిసి పరిశీలించారు. కేటిఆర్ మొదటగా గణపురం మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని, గాంధీనగర్‌లో మహాత్మా జ్యోతిబాపూలే బాలికల వసతి గృహాన్ని, నూతనంగా నిర్మించిన 1000క్వాటర్స్, డైట్ కళశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి కేటిఆర్తఠ పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నట్లు, కాగా జిల్లా పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్‌పి అద్దూరి రాములు, చిట్యాల సిఐ పులి వెంకట్ గౌడ్, గణపురం ఎస్ఐ మ్యాక అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## జోడో యాత్రకు..జోరుగా కదిలి రావాలి...

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ఈనెల 22న టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రను చేపట్టనున్నారని, ఈయాత్రను విజయవంతం చేయాలని టిపిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 22న ఉదయం చిట్యాల మండలం చల్లగరిగ గ్రామం నుండి రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్రను చేపట్టనున్నారని తెలిపారు. ఈయాత్ర జూకల్, తిరుమలాపూర్, వెంకట్రావ్‌పల్లి(సి), చిట్యాల, ఏలేటి రామయ్యపల్లి, నవాబుపేట మీదుగా మొగుళ్లపల్లికి చేరుకొని బస్టాండ్ సెంటర్‌లో సాయంత్రం పబ్లిక్ కార్నర్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. యాత్రలో ఇంటింటికి వెళ్లి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాహూల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.

**-పబ్లిక్ కార్నర్ మీటింగ్ స్థల పరిశీలిన..**

బస్టాండ్ కూడలిలో జరిగే పబ్లిక్ కార్నర్ మీటింగ్ స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుమార్ స్వామి, దూడపాక శంకర్, పోలినేని లింగారావు, బండి సుదర్శన్ గౌడ, మండ రవి, తక్కళ్లపల్లి రాజు, చిలుకూరి దేవేందర్ రెడ్డి, యండి రఫీ, నడిగోటి రాములు, క్యాతరాజు రమేష్, నీరటి మహేందర్, యార రవి కుమార్, ఒనపాకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

## -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

చిట్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లాలో పర్యటించనున్నట్లు ఆపార్టీ జిల్లా అధ్యక్షురాలు, జడ్పీ ఛైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తెలిపారు. మండలకేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. అభివృద్ధి



కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో భాగంగా ఐటీ శాఖ మంత్రి ఈనెల 23న జిల్లాలో పర్యటించడం జరుగుతుందని చెప్పారు. మంత్రి పర్యటనను జిల్లా, మండల, గ్రామస్థాయి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రారంభోత్సవాల అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభకు వేలాదిగా కార్యకర్తలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపిటీసీ కట్కూరి పద్మ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్ రావు, మెరుగు సంపత్, కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహమ్మద్, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత

చిట్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

మండలకేంద్ర శివారు వెంకట్రావుపల్లి(సి)కి చెందిన పుల్ల నరేష్ ఇటీవల మృతి చెందాడు. కాలనీ అంబేద్కర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.25వందల నగదుతో పాటు 50కిలోల బియ్యాన్ని పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్ల సతీష్ కుమార్, ఏవైఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లు మల్లయ్య, అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షుడు పుల్యాల సురేష్, వార్డు సభ్యురాలు పుల్ల రజిత అశోక్, కమిటీ సభ్యులు రమేష్, మాస్ రాములు, పవన్, సుమన్, గణేష్, సందీప్, మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.



# పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



ఈ విద్యాసంవత్సరం రాబోవు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో మొదటిస్థానం సాధించాలని మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఓపంక్షన్‌హాల్‌లో 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపైఅవగాహాణ కార్యక్రమాన్ని నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ...విద్యాశాఖ ఆధ్వర్యంలో పరీక్షల ముందు నిర్వహిస్తున్న విద్యార్థులకు అవగాహణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడ్తుందన్నారు. విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని పొగొట్టుకుని నిర్భయంగా పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యోగీశ్వర్‌రావు, ఎంపిడిఓ శేషాద్రీ, కాంప్లెక్సు ఎచ్‌ఎంలు ఖలీద్ ఆహ్మద్, వెంకటేశ్వర్లు, తాడూరి గంగాధర్, ఉన్నతపాఠశాల ఎచ్‌ఎంలు రమేష్, శేషు, ఎంఐఎస్ కోఆర్డీనేటర్ మస్కపురి సుధాకర్, సిఆర్‌పిలు బొడ్డు వీరస్వామి, డాక్టర్ బాస్కర్‌రావు, రవి,కవిత, ఐఈ ఆర్పీలు ప్రవీణ్, యాకయ్య, మెసెంజర్ రత్నపురం యాకయ్య,

పిఈటిలు కిషన్, హిమామ్ తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపెల్లిలో......

దంతాలపెల్లి : ఈ విద్యాసంవత్సరం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా పరీక్షలను పూర్తిచేసి విజయం సాదించాలని మండల విద్యాశాఖ



ప్రత్యేక అధికారి నాగమణి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఒ ఫంక్షన్‌హాలులో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా, విద్యలో వెనుకబడిన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా పొగ్రాం అధికారి మహాంకాళిబుచ్చయ్య, బ్రహ్మకుమారి, ప్రధానోపాద్యాయులు శ్రీనివాస్, ఆయా పాఠశాలల ఉపాద్యాయులు మౌలాలి, శంకరయ్య, వెంకన్న, శంకర్ పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం


తొర్రూరు రూరల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త



ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం డివి జన్‌కేంద్రంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ బిఆర్‌ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాలల్లో ఎస్సి,ఎస్టీ నిరుపేదల భూములకు పట్టాలు లేకపోవడంతో రైతుబంధు, రైతుభీమా, ప్రదానమంతి కిసాన్ పథకాలకు దూరం అవుతున్నారని అన్నారు. మండలంలోని వెలికట్టె,మాటేడు, మడిపెల్లి, పత్తెపురం గ్రామాలల్లో రియల్‌ఎస్టెట్ వ్యాపారులు వెంచర్లు వేసి ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండికోడుతు రిజిస్ట్రేషన్‌లు, నాలా పన్నులు కట్టకుండా రైతుబంధులాంటి పథకాలతో లబ్ధి పొంతుతున్నారని ఆరోపించారు. వెంచర్‌లలో గ్రీన్‌ల్యాండ్ తీయకుండా, తీసిన వాటిని మళ్లి అమ్ముకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని వీటిపై రెవెన్యూ అధకారులు దృష్టిసారించాలని అన్నారు. అమ్మాపురం ఎంపిటిసి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలల్లో రైతులు సాగుచేసిన వరిపంటకు చీడలువచ్చి ఇబ్బందులు పడుతుంటే వ్యవసాయ అధికారులకు పట్టింపులేదని కార్యాలయాల్లోనే సేదాతీరుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగేంద్రప్రసాద్, ఎంపిడివో సింగారపు కుమార్, వివిధ శాఖల మండల అధికారులు వెంకన్న, కుమార్,మీరాజ్, గౌస్,పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇండ్ల నిర్మాణాలపై తనిఖీలు

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



గత కొన్ని నెలల నుండి తొర్రూరు మున్సిపలిటీ పరిధిలో నిర్మాణాలు అవుతున్న ఇండ్లను మున్సిపల్ అధికారులు పరిశీలించడం జరుగుతుందని కమీషనర్ సింగారపు కుమార్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిది లోని ఇండ్ల నిర్మాణం చేస్తున్న యాజమనులకు సంబందించిన నోటీస్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు చేపడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మున్సిపల్ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు రంజిత్, సునిల్,రంజిత్,రాజు తదితరులు ఉన్నారు.

## కంటి పరీక్షలు చేయించుకోవాలి

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలను చేయించుకోవాలని పారామెడికల్ ఉప వైద్యాధికారి సిహెచ్ వనాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సోమారపుకుంట తండా గ్రామపంచాయతీలో కంటి వెలుగు శిభిరాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కంటి ఆపరేషన్‌లు అవసరం ఉన్నవారికి ఉచితంగా నిర్వహించి వారికి సౌకర్యాలుకల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు హరికృష్ణ, కృష్ణ, ఆనంద్, ఎఎన్‌ఎంలు, సుభాషిణి,శారధ,సుధాకర్,ఆశా కార్యకర్తలు అరుణ,ఉపేంద్ర, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

దంతాలపల్లి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



కొంతమంది ఎరువుల దుకాణాల యజమానులు రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయాలు జరుపుతున్నారని అలాంటివారిపై శాఖపరమైన చర్యలు తీసుకోక తప్పదని మం డల ఇంచార్జ వ్యవసాయ అధికారి కుమార్ అన్నారు. సోమ వారం మండలకే ంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత వారం రోజులుగా మండలకేంద్రంలో ఎరువుల దాకాణాలలో రైతులకు యూరియా మందు కొనుగోలు చేస్తే ఇతర మందులు ఇస్తామని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అలాంటివి రుజువైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో అధికారులు భరత్, దీక్షిత్, శిరీష తదితరులు ఉన్నారు.

## స్కూల్ బస్సు ఢీ, తీవ్ర గాయాలు

దంతాలపల్లి,ఫిబ్రవరి20,ప్రభాతవార్త



ప్రమాధవశాత్తు ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొని గ్రామపంచాయతీ అధికారికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మండలకేంద్ర శివారు ప్రాంతంలో చొటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఒ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు మండలంలోని చారితండా నుండి మండలకేంద్రానికి వస్తున్న సమయంలో ఉద్యోగం నిర్వహించే మరిపెడ మండలంలోని నీలికుర్తి గ్రామానికి కొండ రాంమూర్తి వెళ్తున్న క్రమంలో ప్రమాధవశాత్తు స్కూల్‌బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స కోసం తొర్రూరు ఆసుపత్రికి తరలించారు.

## వివాహిత అనుమానాస్పద మృతి

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త

వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన మండలంలోని నాంచారిమడురు గ్రామశివారు ప్రాంతంలో సోమ వారం చొటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రాయపర్తి మండలం పన్యనాయక్ తండాకు చెందిన జాటోతు సునిత(35) నాంచారి మడూరు రెవెన్యూ పరిధిలోని తన పంట పొలాల దగ్గర మృతిచెందిందని ఈ మృతికి ఆమె అత్తమామ, కుటుంబ సభ్యులపై అనుమానం ఉందని తెలిపారు. ఈ సంఘటనపై మృతురాలి తల్లి ఆంగోతు సుగుణమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రత్యేక శాఖను ఏర్పాటుచేయాలి

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త

తెలుగుభాషను అమలు చేయడం కోసం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలల్లో ప్రత్యేకశాఖను ఏర్పాటు చేయాలని శ్రీశ్రీ కళావేధిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు అన్నారు. సోమవారం డివిజన్‌కేంద్రంలో ఆయన మాట్లాడుతూ..జీవితంలో మొట్టమొదటగా నెర్చుకున్న భాష మాతృభాష అని శిశువుకు జ్ఞానం లేనప్పుడు తనలో ఉన్న అనుకరణఅనే సహాజ ప్రవృత్తితో తన పరిసరాలలోని వారి భాషను అనుకరిస్తూ అనుభూతిని వ్యక్తం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.

# తొర్రూరు వార్త

## బొడ్రాయి పండుగకు ఆర్థిక సహాయం

నెల్లికుదురు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



మండలంలోని సౌళ్ళతండా గ్రామపంచాయతీ బొడ్రాయి పండుగను పురష్కరించుకుని తన వంతు సహాయంగా రూ.20వేల 116 చెక్కును అందచేసినట్లు కాంగ్రేస్‌పార్టీ నాయకులు, డాక్టర్ మురళినాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వెంకన్న నాయక్, మైబు నాయక్, వార్డు సభ్యులు రాములు, రాజశేఖర్, నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, బండి గుట్టయ్యలతోపాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



లబ్ధిదారులను ఎంపిక చేసి,డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు చేప ట్టాలని మండలంలోని రామన్నగూడెం గ్రామా నికి చెందిన నిరు ే ఎదలు స్థానిక తహాశీల్దార్ యోగీ శ్వర్‌రావుకు వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....రామన్నగూడెం శివారుకు చెందిన సర్వే నెంబర్ 39,62లలో 60మందికి 1998సంవత్సరంలో లబ్ధిదారులు సగం డబ్బులు, ప్రభుత్వం సగం డబ్బులు చెల్లించి కొనుగోలు చేశామన్నారు. కానీ నేటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం అభూమిలో వ్యవసాయ గిడ్డెంగులను నిర్మించిదని,ఐనప్పటికి గిడ్డంగులు నిర్మించిన స్థలంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సుమలత, మల్లమ్మ,స్వరూప, కళమ్మ, ఉపేంద్ర, రేణుక, పద్మ, మంజుల, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్మీకుల జిల్లా పాదయాత్రకు తరలిన కార్మీకులు

నెల్లికుదురు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



కార్మీకుల సమస్యల సాధనకై జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు తలపెట్టిన కార్మీకుల జిల్లా పాదయాత్రకు తరలిన కార్మీకులు మండలంలోని వివిద గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివెళ్ళినట్లు సిఐటియు మండల కన్వీనర్ ఇసంపెల్లి సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ....కార్మీక వర్గాల సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా అందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మీకసంఘం నాయకులు తిలక్‌బాబు, గ్రామపంచాయతీ వర్కర్సు యూనియన్ మండల కన్వీనర్ బొల్లం ఎల్లయ్య, ఎల్తూరి నర్సయ్య, రాము, వెంకన్న, భవననిర్మాణ కార్మీకసంఘం మండల కార్యదర్శి దస్తగిరి, సోమయ్య, మాస్సింగ్, ముత్తయ్య, యాదగిరి, రవి, యాకన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధరలకే విక్రయించాలి : ఎంఏఓ

నర్సింహులపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే యూరియాను రైతులకు విక్రయించాలని స్థానిక ఎంఏఓ రామకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనేఇ ఫర్టీలైజర్లు, పెస్టీసైడ్సు దుఖానాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....దుఖానదారులు నిల్వలను ధరల పట్టికలపై ఉంచాలన్నారు.దుఖానాల్లో కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగ్గా బిల్లులు ఇవ్వాలని, నిబంధనలు పాటించని వారపై చట్టరీత్య చర్యలు తీసుకోబడుతుందన్నారు.

# ముందుకు సాగని ప్రహరీ నిర్మాణం

*గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

గూడూరు శివారులో ఉన్న మార్కెటింగ్‌శాఖ గిడ్డంగి చుట్టూ చేపట్టిన ప్రహరీగోడ నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయింది. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలోకి వచ్చే గూడూరు మండలంలో ఐదు సంవత్సరాల క్రితం సుమారు రూ.3 కోట్ల నాబార్డు నిధులతో ఈ గిడ్డంగిని నిర్మించారు. గిడ్డంగి నిర్మాణ సమయంలో దాని ముందు వైపు తప్ప మిగిలిన మూడు పక్కల ప్రహరీ నిర్మించకుండా వదిలేసారు. దీని కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులపై పలుమార్లు 'వార్త' లో కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. ఈ క్రమంలో ఈ సంవత్సరం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ప్రహరీలేని ప్రాంతంలో గోడ నిర్మించేందుకు రూ.40 లక్షల అంచనా వ్యయంతో టెండర్లను కూడా ఆహ్వానించి ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించింది. మూడు మాసాల క్రితం





ప్రహరీగోడ నిర్మాణ పనులు ప్రారంభించగా చుట్టూ బేస్‌మెంట్, డమ్మీ పిల్లర్లు నిర్మించి వదిలేసారు. ఆ తర్వాత గోడ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. మళ్లీ పనులు ముందుకు సాగకపోవడంతో ప్రహరీ నిర్మాణం ఆగిపోయింది. బిల్లుల చెల్లింపు ఆలస్యం కారణంగా పనులకు బ్రేక్ పడినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా ప్రహరీగోడ నిర్మాణం పనులపై ధృష్టి సారిస్తామని నెక్కొండ మార్కెట్ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఇటీవల కాంట్రాక్టర్‌కు నిర్మాణానికి సంబంధించి పార్ట్ పేమేంట్ కూడా జరిగినట్లు తెలిపారు. వెంటనే పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు.

# ట్రైబల్ జర్నలిస్టులకు చేయూతనివ్వాలి

## మార్చి 5న మానుకోటలో రాష్ట్రమహాసభ

*గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

ట్రైబల్ జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తేజావత్ రవినాయక్, బానోతు లక్ష్మణ్‌నాయక్‌లు కోరారు. గూడూరులో సోమవారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. ట్రైబల్ జర్నలిస్టులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రైబల్ జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, సమాజంలో నెలకొని ఉన్న సమస్యలకు వెలికితీయడంలో ట్రైబల్ జర్నలిస్టులు కూడా కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. వార్త సేకరణలో ట్రైబల్ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలపై ధృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రైబల్ జర్నలిస్టులను రాష్ట్ర వ్యాప్తంగా ఏకం చేయడానికి తమ సంఘం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా ఇప్పటికే అన్ని జిల్లాల్లో జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ట్రైబల్ జర్నలిస్టుల సమస్యల సాధనపై ఉద్యమ కార్యాచరణను రూపొందించుకునే లక్ష్యంతో మార్చి 5న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభల నిర్వహణకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు బోడ రాజు, తేజావత్ ప్రమోద్, భూక్య మంగీలాల్, బానోతు నర్సింహ, లూనావత్ సుమన్, లావుడ్యా వెంకన్న, బోడ గణేష్, బోడ బాలాజీలు పాల్గొన్నారు.

# జ్యోతిబా గురుకులాన్ని సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రటరీ

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు పలు సూచనలు

*గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

మండలంలోని మట్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న జ్యోతిబా పూలే బిసి బాలికల గురుకులాన్ని బిసి వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేష్, సెక్రటరీ మల్లయ్య భట్టులు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. తరగతుల నిర్వహణ సమయం దాటిన తర్వాత ఈ అధికారులు గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించడంతో బోధనాసిబ్బంది ఉలిక్కిపడ్డారు. గురుకులం ప్రాంగణాన్ని, తరగతి గదులు, డార్మెటరీహాల్స్, డైనింగ్‌హాల్స్‌ను ఈ అధికారులు పరిశీలించి గురుకులం నిర్వహణ తీరు గురించి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థులతో మాట్లాడి వారిని కుడా వారికి అందుతున్న సేవలపై ప్రశ్నించారు. కొత్తగా ప్రారంభమైన ఈ గురుకులంలో తొలిసారి ఎస్ఎస్‌సి విద్యార్థుల బ్యాచ్ వార్షిక పరీక్షలకు హాజరువుతున్న క్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ వారితో మాట్లాడి పలు సూచనలు చేసారు. నిరుపేద కుటుంబాల నుండి వచ్చి గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం కార్పోరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నదని, దీనిని ధృష్టిలో ఉంచుకొని బాలికలు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేసే దిశగా వారిలో స్ఫూర్తిని నింపే విధంగా ఈ అధికారి పలు సూచనలు చేసారు.



గురుకులం బోధనా సిబ్బందితో కూడా మాట్లాడి అంకితబావంతో విధులు నిర్వర్తించాలని, బాలికలను చదువు పట్ల ప్రోత్సహించాలని కోరారు. రెండు గంటలపాటు (రాత్రి 8 గంటల వరకు) గురుకులం ప్రాంగణంలోనే ఉన్న అధికారులు అన్ని వివరాలు సేకరించారు. గురుకులం నిర్వహిస్తున్న భవన సముదాయ యజమానితో కూడా ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రాంగణంలో బాలికలకు సౌకర్యవంతంగా మరిన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. వీరి వెంట ఆర్సీఓ రాంరెడ్డి కూడా ఉన్నారు.

# స్టార్టర్లను తొలగించడం సరైందికాదు

## - సిపిఐ కార్యదర్శి పోకల

వ్యవసాయానికి ఉపయోగించే కరెంటు సరఫరా కోసం రైతులు ఏర్పాటు చేసుకున్న ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించడం సరైందికాదని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో సోమవారం జరిగిన సిపిఐ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వ్యవసాయనికి ఉపయోగించే కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియన పరిస్థితి నెలకొందన్నారు. దీంతో రైతులు తమ పొలాల వద్ద ఉన్న మోటర్లకు ఆటోమెటిక్ స్టార్టర్లను ఏర్పాటుచేసుకున్నారని తెలిపారు. 24గంటల కరెంటు సరఫరా చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం వాస్తవంగా రోజుకు తొమ్మిది, పది గం టలు కూడా ఇవ్వటం లేదన్నారు. అది కూడా ఎన్నిసార్లు పోయి వస్తుందో అందరికి తెలిసిన విషయమేనన్నారు. పక్షాన సిపిఐ పార్టీ పోరాడుతుందన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గ ంలు, వెంకన్న, ముండ్ల కోటయ్య పాల్గొన్నారు




# నిరుపేద కుటుంబానికి సాయం

*గూడూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

మండలంలోని మదనాపురం శివారు బీర్‌బల్‌తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య పూల్‌సింగ్‌కు తమ సంస్థ ద్వారా బియ్యంతో పాటు ఆర్థికసాయం అందజేసినట్లు 'ఒక్కరు మారినా చాలు' ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాంకుడోతు గోపినాథ్ తెలిపారు. నిరుపేద పూల్‌సింగ్ కూతురు వివాహం ఈనెల 22న నిశ్చయమైన క్రమంలో వారి ఆర్థిక పరిస్థితి ధృష్ట్యా ఈ సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. తమ ప్రయత్నానికి సహకరించి ఆర్థిక సహాయం అందించేందుకు పాత్రికేయుడు లక్ష్మణ్‌నాయక్, వెంగంపేట సర్పంచ్ భర్త కట్ల విష్టులు ముందుకొచ్చారని తెలిపారు. వారందించిన తోడ్పాటుతో పూల్‌సింగ్ కుటుంబానికి సాయమందించామని, తమకు సహకరించిన వారిద్దరికి గోపినాథ్ ఈ సందరభ్ంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో పర్యటించిన బండి సంజయ్

## ..మృతి చెందిన కుటుంబాలకు భరోసా

*ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 20:*



మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో దళిత మోర్చా మండల అధ్యక్షుడు గాజుల ఐలయ్య ఇటీవల అనారోగ్యంకు గురికాగా వారి ఇంటికి వెల్లి పరమార్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విరనారాయణ పూర్ గ్రామంలో ప్రమాదావాశాత్తు మృతి చెందిన ఎబివిపి విధ్యార్థి వరప్రసాద్ కుటుంబాన్ని పరమార్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, సూర్యపేట జిల్లా ఇంచార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరాం, చక్రవర్తి, జన్నపు రెడ్డి సురెందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపే ప్రజా మద్దతు

## ..బిఆర్ఎస్‌లో చేరిన ఇతర పార్టీ నాయకులు

## ..కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



*హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 20:*

గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పరిధిలోని చిన్న గుంటూరు పల్లి, పెగడ పల్లి గ్రామాలకు చెందిన సుమారు వంద మంది కార్యకర్తలు బిజెపి, కాంగ్రెస్ నుండి బిఆరఎస్ పార్టీలోకి వర్దన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ సమక్షంలో చేరారు. ఈ సంధర్భంగా డివిజన్ అధ్యక్షుడు నరేడ్ల శ్రీధర్ అధ్యక్షతన వడిచెర్ల నవీన్ రెడ్డి, గాదె అమర్ రెడ్డి, ఆయూజ్, వంశీ, నాచరాజు, చందు తదితరులను ఎమ్మెల్యే వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారిని ఉద్దేసంచి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఆకర్శితులై బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. దేశ ప్రజలు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని సంక్షేమ పథకాలవైపు చూస్తున్నారని పార్టీ కార్యకర్తలు నాయకులు కెసిఆర్ ప్రవేశ పెట్టిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకుల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాఖల వారిగా ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** ప్రజలు వివిధ సమస్యలపై ప్రతి సోమవారం ప్రజావాణిలో విన్నవించుకున్న సమస్యలపై ఆయా శాఖల జిల్లా అధికారులు పరిశీలించి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రజలు వివిధ సమస్యలపై విన్నవించుకున్నారు. కేసముద్రం మండలం కల్వల గ్రామశివారు గాంధీపురం ప్రాంతానికి చెందిన దొంగరి అంజయ్య తన భార్య అనారోగ్యంతో చనిపోవడం జరిగిందని ఆమె పేరుమీద ఉన్న సర్వే నెంబర్ 235.1ఎ,1,13,3లోని ఎకరం ఇరువై గుంటల భూమి తనపేరుపై నమోదు చేయాలని, కాట్రపల్లి గ్రామశివారు భవానిగడ్డతండ ప్రాంతానికి చెందిన రైతులు తమ భూములు నాగారం పరిధిలో 1120.1లో ఉన్నయని పలుమార్లు ధరఖాస్తు చేసుకున్నా వాటిపై హక్కుపత్రాలు ఇవ్వలేదని కోరారు. గార్లమండలం పుల్లూరు గ్రామశివారు పీక్లతండాకు చెందిన భూక్య రేణుక తన భర్త పోలీస్‌శాఖలో విదులు నిర్వహిస్తూ మరణించడం జరిగిందని తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని తనకు ఉద్యోగం, వ్యవసాయ భూమిని కేటాయించాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో అనేక సమస్యలపై ప్రజలు అందించిన ధరఖాస్తులను పరిష్కరించాలని, ఇప్పటివరకు ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తుల పరిస్థితిని తెలుపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ఎం.డేవిడ్, అభిలాషఅభినవ్ లు ఉన్నారు.

## విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా దందా

### పట్టించుకోని సంబంధిత అధికారులు

### ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

**ప్రభాతవార్త- పోచమ్మమైదానం:**

గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ పోచమ్మమైదానం జంక్షన్ దేశాయ్‌పేట రహదారి గుండా అలాగే 13వ డివిజన్‌లోని దేశాయిపేట చెరువు వద్ద గత కొంత కాలంగా అక్రమ ఇసుక రవాణా విచ్చలవిడిగా సాగిస్తున్నారు. ఈ ఇసుక అక్రమ దందా రోడ్డుకు ఇరువైపుల సుమారు 60కి పైగా ట్రాక్టర్లు రోడ్డు మీదనే ఇసుక అక్రమ దందా ఉదయం 5గంటల నుండి 12గంటల వరకు వారి ఇష్టానుసారం రోడ్లమీద ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగిస్తూ, పోచమ్మమైదాన్ నుండి దేశాయ్‌పేట రోడ్డు ప్రాంత పరిధిలోని వ్యాపారస్తులు, వాహనదారులకు, ముఖ్యంగా ఉదయాన్నే తల్లిదండ్రులు తమ తమ పిల్లలను స్కూళ్లకు తీసుకొని వెళ్లే క్రమంలో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దారి పొడవునా ఇసుక ట్రాక్టర్లతో ఇబ్బందుల నేపథ్యంలో స్థానికుల నుండి ఫిర్యాదులు అందించినప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఉదయం 8గంటలకు దేశాయిప్‌పేట, 80 ఫీట్ రోడ్డు కిరువైపులా నిలిపి స్థానిక దుకాణాదారులకు, వచ్చి పోయే వాహనాలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ నగరంలోకి ఇసుక మాఫియాను నియంత్రించలేకపోతున్నా అధికారుల పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ అక్రమ ఇసుక తరలించే కొన్ని ట్రాక్టర్లకు ఎటువంటి అనుమతి పత్రాలు లేని ట్రాక్టర్లను, సరైన వాహన పత్రాలు, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్‌లు కూడా లేకుండా వీరు ఈ అక్రమ దందా బహిరంగంగా నడుపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ ఇసుక మాఫియాను నియమత్రించి నగరంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫికక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ అధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.





## నిలిచిపోయిన కమ్మపల్లి, చంద్రయ్యపల్లి

# రోడ్డు నిర్మాణం పనులు

**నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని కమ్మపల్లి, చంద్రయ్యపల్లి గ్రామాలను కలుపుతూ నిర్మాణం చేపట్టిన బీటీ రోడ్డు పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాలలో రోడ్లు నిర్మిస్తూ ప్రజలకు సౌకర్యం కల్పిస్తున్నామని ప్రకటనలు చేస్తున్నప్పటికి నిర్మాణాలు మాత్రం కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పేపర్లలో మాత్రం బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం కొరకు రూపాయలు కోట్ల కొలది మంజూరి అయ్యాయని ప్రకటిస్తున్నారే తప్పా ఎక్కడ ఇప్పటి వరకు రోడ్లు పూర్తయిన దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ క్రమంలో మండలంలోని కమ్మపల్లి నుంచి దుగ్గొండి మండలం తిమ్మంపేట వరకు ఎంఆర్ఆర్ గ్రాంట్ ద్వారా రూపాయలు 90లక్షలు మంజూరి అయ్యాయి. అదేవిధంగా కమ్మలపల్లి నుంచి చంద్రయ్యపల్లి వరకు రూపాయలు 60లక్షలు మంజూరి అయ్యాయి. దీంతో పదవులు దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డును వెడల్పు చేసి చదును చేసిన అనంతరం ఒక లేయర్ కంకర పోశారు. ప్రారంభంలో పనులు చక చక జరగగా గత నెల రోజుల నుంచి నిర్మాణం పనులు ముందుకు సాగక పోవడంతో రోడ్డుపై పోసిన మొదటి లేయర్ కంకర వేసి చిందర వందరగా కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వేసవిలో చంద్రయ్యపల్లి, దాసరిపల్లి, కమ్మపల్లి మీదుగా దుగ్గొండి మండలం తిమ్మంపేట వరకు సీసీ రోడ్డు పనులు పూర్తయితే వర్షాకాలంలో తమకు ప్రయాణం చేయడానికి సులువుగా ఉంటుందని సంబరపడ్డ గ్రామస్తులకు నిరాషే మిగులుతుంది. ఈ గ్రామాల ప్రజలు తిమ్మంపేట నుంచి లక్నెపల్లి మీదుగా నిత్యం వరంగల్‌కు ప్రయాణాలు కొనసాగిస్తుంటూరు. ప్రారంభంలో పనులు వేగవంతంగా చేసిన కాంట్రాక్టర్ అర్థాంతరంగా పనులు నిలిపివేయడంలో ఆంతర్యం ఏమిటో అని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మంజూరికి ముందు చేసిన అంచనా ప్రతిపాధనల కంటే ప్రస్తుతం మెటీరియల్ రేట్లు పెరగడం, దీనికి తోడు జీఎస్టీ అధికంగా చెల్లించాల్సి రావడంతో పని పూర్తి చేస్తే నష్టం వస్తుందనే అనుమానం ఒకటైతే ఇప్పటి వరకు చేసిన పనికి నిధులు మంజూరి అయితేనే పనులు చేస్తామనే ఆలోచనలో సదరు కాంట్రాక్టర్ ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నిధుల మంజూరిపై ఏప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో తెలియక పోవడం వల్ల ఇప్పటికే కొంత మంది సర్పంచ్‌లకు ఇతర కాంట్రాక్టర్లకు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో మనోవేధనకు గురైన సందర్భాలు ఉన్నాయి. అదేవిధంగా ప్రభుత్వం ఏప్పుడు రద్దు అవుతుందో తెలియని పరిస్థితి ఉండటం ముందస్తు ఎన్నికల కోడ్ పడితే బిల్లులు రావడంలో జాప్యం జరుగుతుందనే అనుమానం కూడా కాంట్రాక్టర్లలో ఉన్నట్లు తెలుస్తోంది. అర్థాంతరంగా పనులు నిలిపి వేయడంతో మూడు గ్రామాల ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ల చేత త్వరితగతిన పనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.

### త్వరలోనే పనులు ప్రారంభిస్తాం: ఏఈ

నిలిచిపోయిన రోడ్డు పనులను అతి త్వరలోనే మళ్లీ ప్రారంభిస్తామని పంచాయతీ రాజ్‌శాఖ ఏఈ రజినీకాంత్ తెలిపారు. పెరిగిన జీఎస్టీ రేట్లకు అనుగుణంగానే తిరిగి పనులకు ప్రతిపాధనలు పంపామని తెలిపారు. అదేవిధంగ సదరు కాంట్రాక్టర్ రోడ్డు పనులను పూర్తి చేయడానికి ఇంకా ఆరు నెలల సమయం ఉందని త్వరలోనే బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేయిస్తామన్నారు. మూడు గ్రామాల ప్రజలు ఎలాంటి అనుమానాలు పడకూడదని కాంట్రాక్టర్‌కు ఇచ్చిన గడువు సమయంలోపే రోడ్డు నిర్మాణం చేయిస్తామని ఆయన తెలిపారు.



## గ్రామాల్లో అంగన్ వాడీ టీచర్ల కృషి అమోఘం

### జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

### టీచర్లు,హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలి

### టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ సింగ్

### టిఎన్‌జిఓస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు



**ములుగు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల్లో అంగన్ వాడీ టీచర్ల సేవలు అమోఘమని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సోమవారం తెలంగాణ అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాసభ సమావేశం జరిగింది. టిఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంగన్ వాడీ టీచర్ల కృషి అధికంగా ఉంటుందని, వారిపై ఉన్న గౌరవంతోనే ఈ సమావేశానికి హాజరైనట్లు ఆయన తెలిపారు. అంగన్ వాడీ టీచర్లు, హెల్పెర్లు విధులు నిర్వహించకపోతే గ్రామాలలో చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు బాలింతలకు అందించే సప్లిమెంటరీ ఫిడింగ్ నిలిచి పోతుందని తద్వారా వారి అభివృద్ధి నిలిచిపోతుందని తద్వార వారి అభివృద్ధి నిలిచిపోతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అంగన్ వాడీ టీచర్ల, హెల్పర్ల అసోసియేషన్ ములుగు జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్ మాట్లాడుతూ అంగన్ వాడీ టీచర్ల, హెల్పర్‌ల సమస్యల పరిష్కరించాలని ఆయన కోరారు. కాగా నూతన కమిటీ జిల్లా అధ్యక్షురాలు గా ఎనగందుల సునీత, కార్యదర్శిగా అనుమాండ్ల భాగ్య, కోశాధికారిగా పుట్ట దేవిక, ఉపాధ్యక్షులు కె. మంజుల, లక్ష్మీనర్సమ్మ, సహాయ కార్యదర్శులు గోరంట్ల కవిత, ప్రమీల, ఇసి మెంబర్లు సరోజ, సంధ్యారాణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టిఎన్‌జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీలత, సుమాంజలి, అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు సుమారు 350 మంది పాల్గొన్నారు.

## ఆలస్యం లేకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలి

### కలెక్టర్ సిక్తాపట్నాయక్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డీఆర్వో వాసుచంద్ర, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌లు ఇట్టి దరఖాస్తులను తీసుకొని వీటిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖ అధికారులకు సూచించారు.

## మహిళ అధికార ప్రతినిధిగా నాగపురి పావని

**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త :**



స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ మహిళ అధికార ప్రతినిధిగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన నాగపురి పావనిని సోమవారం నియమించడం జరిగింది. ఈమేరకు పావని మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషిచేస్తానన్నారు. తన మీద నమ్మకంతో తనకు ఈ పదవి అప్పగించిన ఎమ్మెల్యే రాజయ్యకు, సహకరించిన ప్రతీ ఒక్కరికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.